

# ఎల్లో సింగం
YELLOW SINGAM

డిజిటల్ న్యూస్ పేపర్ // ఎడిటర్ సూర్యచౌదరి

సంపుటి: 1 | సంచిక: 315 | పేజీలు 15 | వేల 4/- | మంగళవారం 4 నవంబర్ 2025




# లండన్‌లో ఫలించిన చంద్రబాబు చర్చలు

- ఏపీకి రూ.20,000 కోట్ల హిందుజా పెట్టుబడులు!
- గ్రీన్ ఎనర్జీ హబ్‌గా తీర్చిదిద్దే లక్ష్యంతో మెగా ఒప్పందం!
- విశాఖ ప్లాంట్‌కు మరో 1,600 మె.వా. విస్తరణ
- మల్లవల్లిలో ఈవీ తయారీ యూనిట్ రాబోతోంది
- రాయలసీమలో సౌర, పవన ప్రాజెక్టులు త్వరలో
- ఉద్యోగాలకు కొత్త అవకాశాలు.. ఫాస్ట్ ట్రాక్ అమలు
- సీఎం సమక్షంలో రాష్ట్ర ప్రభుత్వంతో హిందుజా ఒప్పందం

*లండన్ పర్యటనలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి ఫలించింది. హిందుజా గ్రూప్ రూ.20,000 కోట్ల భారీ పెట్టుబడులతో ముందుకు రావడం రాష్ట్ర పారిశ్రామిక రంగానికి గేమ్‌చేంజర్‌గా నిలిచింది. విశాఖలో విద్యుత్ సామర్థ్య విస్తరణ, రాయలసీమలో సౌర–పవన ప్రాజెక్టులు, కృష్ణా జిల్లాలో ఈవీ తయారీ యూనిట్ ఏర్పాటుతో ఏపీని గ్రీన్ ఎనర్జీ, ఎలక్ట్రిక్ మొబిలిటీ హబ్‌గా తీర్చిదిద్దే దిశలో నిర్ణయాత్మక అడుగు పడింది. ఈ ఒప్పందం వేలాది ఉద్యోగాలను సృష్టించడమే కాకుండా, ఆంధ్రప్రదేశ్‌ను గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ మ్యాప్‌పై మరింత ప్రకాశింపజేస్తుంది.*





లండన్‌లో చంద్రబాబు..

## ఏపీ పెట్టుబడులకు గ్రీన్ సిగ్నల్!

- ❑ పారిశ్రామిక దిగ్గజాలతో భేటీలు: ఏపీకి భారీ అవకాశాలు
- ❑ విశాఖలో భాగస్వామ్య సదస్సుకు పారిశ్రామికవేత్తలను ఆహ్వానం
- ❑ ఆక్టోపస్ ఎనర్జీకి ఈవీ, క్లీన్ ఎనర్జీ పెట్టుబడుల అవకాశాలు
- ❑ రోల్స్ రాయస్‌తో ఏరోస్పేస్, ఎంఆర్‌ఓ, జీసీసీ ప్రాజెక్టుల చర్చ
- ❑ ఎస్ఆర్ఎయం, ఎంఆర్ఎయం గ్రూప్‌లతో సెమీకండక్టర్లు, బ్యాటరీ స్టోరేజ్ పెట్టుబడులు
- ❑ గ్రీన్ ఎనర్జీ, స్మార్ట్ గ్రిడ్, డేటా అనలిటిక్స్‌లో ఏపీకి మెగా అవకాశాలు
- ❑ ప్రతి భేటీలో రాష్ట్ర పాలసీలు, స్పీడ్-డూయింగ్ బిజినెస్ పద్ధతులు పరిచయం
- ❑ వ్యక్తిగత పర్యటనలోనూ రాష్ట్రంలో పెట్టుబడుల కోసం ముఖ్యమంత్రి వరుస భేటీలు

## అభివృద్ధిని ఆపలేరు, విద్వేషాలతో దాచలేరు

- ప్రజల విశ్వాసం.. అభివృద్ధి దిశగా దూసుకెళ్తున్న ఏపీ

- వైసీపీ విద్వేషాలు.. అసత్య ప్రచారాలతో ప్రజలను మభ్యపెట్టే యత్నం

- ఉద్యోగాలు, పెట్టుబడులు.. ఏఐ ఆధారిత స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ఫలితం

- క్లస్టర్ బేస్డ్ అభివృద్ధి.. ఏకతా దిశగా లోకేష్ పిలుపు

- మీడియాతో మంత్రి లోకేష్

## నీటిమార్గాలే భవిష్యత్ రహదారులు



- లాజిస్టిక్ కారిడార్‌తో గ్లోబల్ ట్రేడ్ హబ్‌గా ఏపీ
- విశాఖలో గూగుల్, అమరావతిలో ఏఐ సెంటర్ సిద్ధం
- ఇన్నోవేషన్, ఏఐ వినియోగంలో ఏపీ ముందంజ
- అరుదైన ఖనిజాల పరిశోధనలో యూనివర్సిటీలు రంగంలోకి
- ప్రపంచ అవసరాలకు కీలకం ఏపీ ఖనిజ సంపద
- పారిశ్రామిక వేత్తలతో సీఎం చంద్రబాబు రౌండ్ టేబుల్ సమావేశం

## విశాఖలో విశ్వనాధం!




- 45 దేశాలు, 300 ప్రతినిధులు, 12 అంతర్జాతీయ సంస్థలు, 72 గ్లోబల్ స్పీకర్లు
- రూ.9.8 లక్షల కోట్ల పెట్టుబడులు, 7.5 లక్షల ఉద్యోగాలు
- గూగుల్, ఆర్సెలర్ మిట్టల్, ప్రీమియర్ ఎనర్జీ వంటి దిగ్గజాలు ఏపీ వైపు
- యువత కోసం 20 లక్షల ఉద్యోగ మిషన్
- "యువగళం"లో ఇచ్చిన హామీ.. హలో లోకేష్"లో ఆచరణ
- ఇది ఒప్పందాల సమ్మిట్ కాదు... అభివృద్ధి సమ్మిట్: లోకేష్
- డబుల్ ఇంజన్.. బుల్లెట్ స్పీడ్.. గ్లోబల్ సక్సెస్
- నవంబర్‌లో ప్రధాన పరిశ్రమలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు
- సీఐఐ పార్టనర్ షిప్ సమ్మిట్ సన్నాహక చర్యలపై మంత్రి నారా లోకేష్

# లండన్‌లో ఫలించిన చంద్రబాబు చర్చలు

## ఏపీకి రూ.20,000 కోట్ల హిందుజా పెట్టుబడులు!

- గ్రీన్ ఎనర్జీ హబ్‌గా తీర్చిదిద్దే లక్ష్యంతో మెగా ఒప్పందం!
- విశాఖ ప్లాంట్‌కు మరో 1,600 మె.వా. విస్తరణ
- త్వరలో మల్లవల్లిలో ఈవీ తయారీ యూనిట్
- త్వరలో రాయలసీమలో సౌర, పవన ప్రాజెక్టులు
- ఉద్యోగాలకు కొత్త అవకాశాలు.. ఫాస్ట్ ట్రాక్ అమలు
- సీఎం సమక్షంలో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం



**లండన్, నవంబర్ 3(ఎల్లో సింగం):**
లండన్ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రానికి పెట్టుబడులను స్వాగతించేందుకు వరుసగా పారిశ్రామిక దిగ్గజాలతో సమావేశం అవుతున్నారు. సోమవారం లండన్‌లోని ది లాంగ్లీ, బకింగ్‌హామ్‌షైర్‌లో హిందుజా గ్రూప్ చైర్మన్ అశోక్ హిందుజా, ఆ సంస్థ యూరప్ చైర్మన్ ప్రకాశ్ హిందుజాతో ముఖ్యమంత్రి భేటీ అయ్యారు. ఏపీలో పెట్టుబడులకు గల అవకాశాలను ముఖ్యమంత్రి ముందుగా వారికి వివరించారు. ఈ భేటీలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి హిందూజా గ్రూప్‌తో కీలక ఒప్పందం కుదిరింది. దశలవారీగా ఏపీలో రూ.20 వేల కోట్ల మేర పెట్టుబడులు పెట్టాలని హిందూజా గ్రూప్ నిర్ణయించుకుంది. ఇందుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వంతో అవగాహనా ఒప్పందంపైనా సంతకాలు చేసింది.

**ప్రధాన ప్రాజెక్టులు :**

విశాఖలోని హిందూజా సంస్థకు ప్రస్తుతమున్న 1,050 మెగావాట్ల థర్మల్ ప్లాంట్‌కు అదనంగా మరో 1,600 మెగావాట్ల వరకు సామర్థ్యాన్ని విస్తరించనుంది. ఒకొక్కటి 800 మెగావాట్ల సామర్థ్యం కలిగిన రెండు కొత్త యూనిట్లను స్థాపిస్తుంది. అలాగే రాయలసీమలో భారీ సౌర, పవన విద్యుత్ ప్రాజెక్టులు ఏర్పాటు చేస్తుంది. మరోవైపు ఆధునిక ఎలక్ట్రిక్ బస్సులు, లైట్ కమర్షియల్ వాహనాల తయారీ లక్ష్యంగా కృష్ణా జిల్లా మల్లవల్లిలో ఎలక్ట్రిక్ వాహనాల తయారీ యూనిట్ నెలకొల్పనుంది. వీటితో పాటు రాష్ట్ర వ్యాప్తంగా %జుఎ% ఛార్జింగ్ నెట్‌వర్క్ తీసుకురానుంది. ఇది రాష్ట్రంలో ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని ప్రోత్సహించేందుకు దోహదపడుతుంది. ఆంధ్రప్రదేశ్‌లో ఎలక్ట్రిక్ మొబిలిటీ హబ్ స్థాపనకు అనంతపురం, కర్నూలు, అమరావతిని హిందుజా పరిశీలించనుంది. ఆంధ్రప్రదేశ్‌ను గ్రీన్ ఎనర్జీ, ఎలక్ట్రిక్ మొబిలిటీ హబ్‌గా తీర్చిదిద్దడంలో హిందుజా గ్రూప్ పెట్టుబడులు కీలకం అవుతాయని ముఖ్యమంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. ఏపీలో పారిశ్రామిక ప్రగతి కోసం అత్యుత్తమ వాతావరణం కల్పించేందుకు ప్రభుత్వం ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందని ముఖ్యమంత్రి అన్నారు. ఈ ఒప్పందంతో రాష్ట్రంలో యువతకు పెద్దఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని చెప్పారు. హిందుజా గ్రూప్ ప్రతిపాదనలు త్వరితగతిన కార్యరూపం దాల్చేలా ప్రత్యేకంగా ఫాస్ట్-ట్రాక్ విండో ఏర్పాటు ద్వారా ట్రాక్ చేస్తామని హిందుజా ప్రతినిధులకు ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.

## లండన్‌లో చంద్రబాబు..

# ఏపీ పెట్టుబడులకు గ్రీన్ సిగ్నల్!

- విశాఖలో భాగస్వామ్య సదస్సుకు పారిశ్రామికవేత్తలను ఆహ్వానం
- ఆక్టోపస్ ఎనర్జీకి ఈవీ, క్లీన్ ఎనర్జీ పెట్టుబడుల అవకాశాలు
- రోల్స్ రాయస్‌తో ఏరోస్పేస్, ఎంఆర్‌ఓ, జీసీసీ ప్రాజెక్టుల చర్చ
- ఎస్‌ఆర్‌ఎయం, ఎంఆర్‌ఎయం గ్రూప్‌లతో సెమీకండక్టర్లు, బ్యాటరీ స్టోరేజ్ పెట్టుబడులు
- గ్రీన్ ఎనర్జీ, స్మార్ట్ గ్రిడ్, డేటా అనలిటిక్స్‌లో ఏపీకి మెగా అవకాశాలు
- ప్రతి భేటీలో రాష్ట్ర పాలసీలు, స్పీడ్-డూయింగ్ బిజినెస్ పద్ధతులు పరిచయం
- వ్యక్తిగత పర్యటనలోనూ రాష్ట్రంలో పెట్టుబడుల కోసం సీఎం వరుస భేటీలు




**లండన్, నవంబర్ 3(ఎల్లో సింగం):**
రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు రావాల్సిందిగా ఆహ్వానిస్తూ వివిధ పారిశ్రామిక వేత్తలతో సీఎం చంద్రబాబు సోమవారం లండన్ లో భేటీ అయ్యారు. వ్యక్తిగత పర్యటన నిమిత్తం ముఖ్యమంత్రి లండన్ వెళ్లినా... రాష్ట్రంలో పెట్టుబడులు, విశాఖలో ఈ నెల 14,15 తేదీల్లో జరగనున్న భాగస్వామ్య సదస్సుకు ఆహ్వానించడం కోసం లండన్ లోని దిగ్గజ సంస్థలకు చెందిన ప్రతినిధులతో సీఎం వరుస భేటీలు నిర్వహిచారు. ఈ వరుస సమావేశాల్లో ఏపీలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను ముఖ్యమంత్రి వివరించారు. పరిశ్రమలు స్థాపించడంతో పాటు.. జీసీసీలు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ఆయా సంస్థల ప్రతినిధులను కోరారు. రాష్ట్రంలో ఏయే ప్రాంతంలో ఏయే రంగాలను అభివృద్ధి చేస్తున్నామనే విషయాన్ని వివరించడంతోపాటు... రాష్ట్రానికి ఆదాయం సమకూర్చి పెట్టి ఉపాధి కల్పించేలా పరిశ్రమలు స్థాపిస్తే... ఆ మేరకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సహకాలను ముఖ్యమంత్రి వివరించారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన పారిశ్రామిక పాలసీలను వివరించారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ స్థానంలో స్పీడ్ డూయింగ్ బిజినెస్ విధానాన్ని అవలంభిస్తున్నామని పారిశ్రామిక వేత్తల దృష్టికి సీఎం చంద్రబాబు తీసుకెళ్లారు. ముఖ్యంగా గ్రీన్ ఎనర్జీ, సెమీ కండక్టర్లు, ఏవియేషన్ వంటి రంగాల్లో పెట్టుబడులు పెట్టే అంశంపై పారిశ్రామిక వేత్తలతో భేటీల్లో ముఖ్యమంత్రి ప్రస్తావించారు.

**జీసీసీలు ఏర్పాటు చేయండి**

పారిశ్రామిక వేత్తలతో జరిపిన వరుస భేటీల్లో భాగంగా ఆక్టోపస్ ఎనర్జీ ఇంటర్నేషనల్ డైరెక్టర్ క్రిస్ ఫిట్జార్డ్ తో ముఖ్యమంత్రి భేటీ అయ్యారు. లండన్‌లో అతిపెద్ద విద్యుత్ సరఫరాదారు సంస్థగా ఆక్టోపస్ ఎనర్జీ ఇంటర్నేషనల్ సంస్థకు పేరుంది. పునరుత్పాదక విద్యుత్ రంగంలో ఏపీలో  పెట్టుబడులు పెట్టాలని ఆక్టోపస్ ఎనర్జీని సీఎం ఆహ్వానించారు. అమరావతి, విశాఖలలో కొత్త టెక్నాలజీ ద్వారా విద్యుత్ సరఫరా, నియంత్రణ రంగంలో పనిచేసేందుకు అవకాశాలు ఉన్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు వివరించారు. క్లీన్ ఎనర్జీ, స్మార్ట్ గ్రిడ్, డేటా అనలిటిక్స్ రంగాల్లో ఏపీలో అవకాశాలు ఉన్నాయని ఆక్టోపస్ ఎనర్జీ ప్రతినిధులకు సీఎం వివరించారు. 160 గిగావాట్లు గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి చేసేలా ఏపీ లక్ష్యం పెట్టుకుందని తెలిపిన చంద్రబాబు... విద్యుత్ రంగంలో ప్రభుత్వం రూపొందించిన పాలసీలను గురించి తెలిపారు. అలాగే విశాఖలో ఈ నెల 14,15వ తేదీల్లో జరగబోయే భాగస్వామ్య సదస్సుకు ప్రతిపాదనలతో రావాలని ఆక్టోపస్ ఎనర్జీ సంస్థను ముఖ్యమంత్రి ఆహ్వానించారు. అలాగే ప్రముఖ మల్టీ నేషనల్ కంపెనీ రోల్స్ రాయస్ గ్రూప్ ప్రతినిధులతో ముఖ్యమంత్రి భేటీ అయ్యారు. ఆ సంస్థ సీటీఓ నిక్కి గ్రేడి స్మిత్‌తో ముఖ్యమంత్రి సమావేశమై రాష్ట్రంలో పెట్టుబడులకున్న అవకాశాలను వివరించారు. ఏరో ఇంజిన్స్, డీజిల్ ప్రొపెల్షన్ సిస్టమ్స్ తయారీలో అంతర్జాతీయ స్థాయిలో ప్రముఖ బ్రాండ్‌గా రోల్స్ రాయస్ సంస్థకు పేరుంది. ఓర్వకల్లులో మిలటరీ ఎయిర్ స్ట్రిప్, విమానాల మెయింటెనెన్స్ రిపెయిర్స్ ఓవర్ హాలింగ్ (ఎంఆర్‌ఓ) యూనిట్ ఏర్పాటుకు అవకాశాలు ఉన్నాయని ఆ సంస్థ ప్రతినిధులకు సీఎం చెప్పారు. ఏపీలో ఏరోస్పేస్ కాంపోనెంట్స్ ఉత్పత్తికి మెరుగైన అవకాశాలు ఉన్నాయని... ఏపీలో పెట్టుబడులు పెడితే కలిగే ప్రయోజానాలను వివరించారు. అలాగే విశాఖ, తిరుపతిలలో జీసీసీ ఏర్పాటు అవకాశాలను పరిశీలించాలని సీఎం చంద్రబాబు కోరారు. భోగాపురం విమానాశ్రయం సమీపంలోనూ ఏవియేషన్ ఎకోసిస్టం, ఎమ్మార్వో ఫెసిలిటీ ఏర్పాటుకు అవకాశముందని సీఎం వెల్లడించారు. ఈ వరుస భేటీల్లో భాగంగా ఎస్‌ఆర్‌ఎయం, ఎంఆర్‌ఎయం గ్రూప్ చైర్మన్ శైలేష్ హిరనందానీ, శామ్కో హెూల్డింగ్ లిమిటెడ్ చైర్మన్ సంపత్ కుమార్ మల్లాయతో ముఖ్యమంత్రి చంద్రబాబు భేటీ అయ్యారు. ఈ క్రమంలో సెమీ కండక్టర్స్, అధునిక ప్యాకేజింగ్ యూనిట్ ఏర్పాటుకు ఎస్‌ఆర్‌ఎయం, ఎంఆర్‌ఎయం గ్రూప్ ఆసక్తి చూపించింది. అలాగే బ్యాటరీ ఎనర్జీ స్టోరేజీ రంగంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను ఈ సంస్థలకు సీఎం చంద్రబాబు వివరించారు. ఈ వరుస భేటీల్లో వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# నీటిమార్గాలే భవిష్యత్ రహదారులు

- లాజిస్టిక్ కారిడార్‌తో గ్లోబల్ ట్రేడ్ హబ్‌గా ఏపీ
- విశాఖలో గూగుల్, అమరావతిలో ఏఐ సెంటర్ సిద్ధం
- ఇన్నోవేషన్, ఏఐ వినియోగంలో ఏపీ ముందంజ
- అరుదైన ఖనిజాల పరిశోధనలో
- యూనివర్సిటీలు రంగంలోకి ప్రపంచ అవసరాలకు కీలకం ఏపీ ఖనిజ సంపద
- పారిశ్రామిక వేత్తలతో సీఎం చంద్రబాబు రౌండ్ టేబుల్ సమావేశం



**లండన్, నవంబర్ 3(ఎల్లో సింగం):** అంతర్గత జలరవాణా మార్గాల ద్వారా అతి తక్కువ వ్యయంతో సరుకు రవాణా చేసేందుకు ఆస్కారం ఉందని ఏపీలో ఈ జల రవాణాకు పుష్కలంగా అవకాశాలు ఉన్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. లాజిస్టిక్ కారిడార్ ద్వారా ఏపీని అభివృద్ధి చేసేలా ప్రణాళికలు రచిస్తున్నట్లు సీఎం లండన్ లోని పారిశ్రామిక వేత్తలకు వివరించారు. లండన్ పర్యటనలో ఉన్న సీఎం చంద్రబాబు సోమవారం వివిధ పారిశ్రామిక వేత్తలతో రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఏపీలో పెట్టుబడులు పెట్టాలని.. అలాగే ఈ నెల జరగనున్న భాగస్వామ్య సదస్సుకు హజరు కావాలని ముఖ్యమంత్రి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయా సంస్థలతో రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధికి తీసుకుంటున్న చర్యలను వివరించారు. రాష్ట్రంలో రోడ్డు, రైలు, వాయు మార్గాలతో పాటు అంతర్గతంగా ఉన్న జలవనరుల్లో జల రవాణా ద్వారా సరకు రవాణాపై పని చేసేందుకు ముందుకు రావాలని లండన్ లోని అరుప్ సంస్థను సీఎం కోరారు. లండన్‌లోని ప్రముఖ నిర్మాణ రంగ సంస్థ ఆరుప్ గ్లోబల్ అఫైర్స్ డైరెక్టర్ జేమ్స్ కెన్నీ, డిజిటల్ రిస్క్ మేనేజ్మెంట్ కంపెనీ అల్తెరిన్ టెక్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఫ్రెడీ వూలాండ్, పీజీ పేపర్ కంపెనీ సీఈఓ పూనమ్ గుప్తా, WMG యూనివర్సిటీ నుంచి గౌరవ్ మార్వాహా, మాంఛెస్టర్ యూనివర్సిటీ నుంచి నానోసైన్స్ ప్రొఫెసర్ రాధాబోయా, ఏఐ పాలసీ ల్యాబ్స్ ఫౌండర్ డైరెక్టర్ ఉదయ్ నాగరాజు, ఫ్లుయెంట్ గ్రిడ్ ప్రెసిడెంట్ రత్న గారపాటి, బ్రిటిష్ హెల్త్ ఇండస్ట్రీ అసోసియేషన్ ప్రతినిధి పాల్ బెంటన్ తదితరులు హాజరయ్యారు. ఏపీలోని టెక్నాలజీ రంగాల్లో అపారమైన అవకాశాలు ఉన్నాయని.. విశాఖలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు కాబోతోందని సీఎం వివరించారు. అమరావతిలోనూ వచ్చే జనవరి నాటికి ఏఐ క్యాంటం కంప్యూటింగ్ సెంటర్ ప్రారంభం కానుందని తెలిపారు. ఏపీలో ఏఐ వినియోగం, నిపుణుల తయారీ వంటి అంశాలతో పాటు ఎకోసిస్టం అభివృద్ధికి ఉన్న అవకాశాలను కూడా పరిశీలించాలని సీఎం స్పష్టం చేశారు. అలాగే అరుదైన భూగర్భ ఖనిజాల వెలికితీతపై వివిధ యూనివర్సిటీలు కూడా భాగస్వామ్యం వహించాలని తద్వారా వాటిని వెలికితీసి ప్రపంచ అవసరాలకు వినియోగించే అవకాశం ఉందని సీఎం స్పష్టం చేశారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



# అభివృద్ధిని ఆపలేరు, విద్వేషాలతో దాచలేరు

- ప్రజల విశ్వాసం.. అభివృద్ధి దిశగా దూసుకెళ్తున్న ఏపీ
- వైసీపీ విద్వేషాలు.. అసత్య ప్రచారాలతో ప్రజలను మభ్యపెట్టే యత్నం
- ఉద్యోగాలు, పెట్టుబడులు.. ఏఐ ఆధారిత స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ఫలితం
- క్లస్టర్ బేస్డ్ అభివృద్ధి.. ఏకతా దిశగా లోకేష్ పిలుపు
- మీడియాతో మంత్రి లోకేష్

**అమరావతి, నవంబర్ 3(ఎల్లో సింగం):** రాష్ట్ర అభివృద్ధి దిశగా ప్రభుత్వం వేస్తున్న ప్రతి అడుగునా ప్రజల విశ్వాసం స్పష్టంగా కనిపిస్తోంది. పెట్టుబడుల ప్రవాహం, పరిశ్రమల స్థాపన, యువతకు ఉపాధి అవకాశాల కల్పన.. ఇవన్నీ కలిసి ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నాయి. అయితే ఈ సానుకూల మార్పుల మధ్య కూడా కొందరు రాజకీయ ప్రయోజనాల కోసం విద్వేషాలు రెచ్చగొడుతున్నారని మంత్రి లోకేష్ తీవ్రంగా విమర్శించారు. "ప్రజలు ప్రతిదీ గమనిస్తున్నారు, ఎవరు రాష్ట్రం కోసం పని చేస్తున్నారు, ఎవరు అడ్డుపడుతున్నారు అన్నది వారికి బాగా తెలుసు" అంటూ ఆయన వ్యాఖ్యానించారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, ఏఐ ఆధారిత ఉద్యోగావకాశాలు, క్లస్టర్ బేస్డ్ అభివృద్ధి – ఇవన్నీ కలిసి ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తును మార్చే శక్తిగా నిలుస్తున్నాయని లోకేష్ స్పష్టం చేశారు.

విలేకరులు అడిగిన ప్రశ్నలకు మంత్రి లోకేష్ మాట్లాడుతూ... రాష్ట్రంలో ఇప్పటివరకు 1.8లక్షల ఉద్యోగాలు కల్పించామని చెప్పారు. త్వరలో నైపుణ్యం పోర్టల్ ప్రారంభించబోతున్నాం. సప్లయ్-డిమాండ్ ఆధారంగా ఏఐ ద్వారా ఇంటర్వ్యూ విధానాన్ని ప్రవేశపెడుతున్నాం. మంత్రులంతా ఎకో సిస్టమ్ పై దృష్టిపెట్టాం, మా అందరి లక్ష్యం ఒక్కటే...20 లక్షల ఉద్యోగాల సాధన. అందరం ఫీల్డ్ కు వెళ్తున్నాం, నవంబర్ లో చాలా కంపెనీల ఫౌండేషన్ స్టోన్స్, రిబ్బన్ కటింగ్స్ ఉంటాయి. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ వల్లే వస్తున్నాయి. ఆర్సెలర్ మిట్టల్ సంస్థ 14నెలల్లో, గూగుల్ 13నెలల్లో, ప్రీమియర్ ఎనర్జీ 45రోజుల్లో రాష్ట్రానికి రప్పించాం. జీసీసీ క్వాలిటీ ఆఫీస్ స్పేసెస్ విశాఖకు వస్తున్నాయి. పార్టనర్ షిప్ సమ్మిట్ లో ప్రభుత్వం, పెట్టుబడిదారులు, ప్రజలు కలిసి వస్తేనే అనుకున్నది సాధించగలం. కులం, మతం, ప్రాంతం ముసుగులో కొందరు విద్వేషాలు రెచ్చగొడుతున్నారు. గూగుల్ ఎనౌన్స్ తర్వాత వైసీపీ కొన్ని పోస్టులు సోషల్ మీడియాలో పెట్టారు. గూగుల్ వల్ల చెట్లు పెరగవని అన్నారు. తర్వాత వారి నాయకుడు నేనే తెచ్చాను అన్నారు. అటువంటి వారి చర్యలపై ప్రజల్లో చైతన్యం రావాలి. ప్రజలు అన్ని చూస్తున్నారు, వారికి అన్నీ తెలుసు. ఎవరేం చేస్తున్నారో అనుక్షణం మొత్తం ప్రజల ముందు ఉంచుతున్నాం. శ్రీకాకుళం ఇన్సిడెంట్ లో ఫేక్ వీడియో వదిలారు. ప్రతిపక్షంలో ఉన్న వైసీపీ వాళ్లు కూడా తెలిసిన కంపెనీలకు చెప్పి రాష్ట్రానికి రప్పిస్తే క్రెడిట్ వారికి ఇస్తా. రాష్ట్రం కోసం అందరం కలిసికట్టుగా పనిచేద్దాం... అభివృద్ధి చేసుకుందాం... ముందుకు తీసుకెళ్లదాం. ఇతర రాష్ట్రాల్లో అంతర్గతంగా కొట్టుకుంటారు. బార్డర్ దాటితే రాష్ట్ర ప్రయోజనాల కోసం పోరాడతారు. దురదృష్టవశాత్తు మన రాష్ట్రంలో అలా లేదు. కలిసికట్టుగా వెళితేనే అనుకున్నది సాధించగలుగుతాం. వివిధ కారణాల వల్ల ఎలక్ట్రానిక్స్ మ్యానుఫ్యాక్చరింగ్ లో మనం వెనుకబడి ఉన్నాం. ఇప్పుడు వాటిపై కూడా దృష్టిసారించాం. ఎడ్యుకేషన్ మంత్రిగా ఇండస్ట్రీ టై అప్ చేసి వర్టికల్, హారిజంటల్ ఇంటిగ్రేషన్ అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నాం.




### పరిశ్రమలకు అనుగుణంగా కరిక్యులమ్

పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా కరిక్యులమ్ బలోపేతం చేస్తున్నాం. టూవీలర్ మెకానిక్ నుంచి క్వాంటమ్ ఇంజనీర్ వరకు ఏఐ సాంకేతికతతో ఇంటర్వ్యూలు నిర్వహిస్తాం. ఏఐ బేస్డ్ ప్లాట్ ఫాం ఏర్పాటుచేస్తున్నాం. అన్నీ అందులో ఇంటిగ్రేట్ చేస్తున్నాం. రాబోయే మూడేళ్లలో గూగుల్, 2028నాటికి ఆర్సెలర్ మిట్టల్, 2026 నాటికి ప్రీమియర్ ఎనర్జీ, ఏఎన్ఎస్ఆర్, ఇతర జీసీసీ సంస్థలు కార్యకలాపాలు ప్రారంభిస్తాయి. ప్రభుత్వాలు కొనసాగిన చోట రాష్ట్రాలు అభివృద్ధి చెందాయి. అందుకు తెలంగాణా, ఒడిశా రాష్ట్రాలు ఉదాహరణ. ప్రజలు కూడా ఆలోచించాలి. ఓవర్ నైట్ అద్భుతాలు జరగవు. ఐదేళ్లు వైసీపీ అధికారంలో ఉన్నపుడు అరాచకపాలన చూశాం. ప్రతిపక్ష ఆఫీసులపై దాడులు, హత్యలు అందరం చూశాం. గతంలో మొదటి పేజిలో ఏరోజు చూసినా అవే వార్తలు వచ్చేవి. ఈరోజు పెట్టుబడులు వంటి పాజిటివ్ న్యూస్ వస్తున్నాయి. రాష్ట్రంలో రోడ్లు బాగుచేశాం, ఇటీవల వర్షాలతో కొన్ని రోడ్లు పోయాయి. ఉభయగోదావరి జిల్లాలో వైట్ టాపింగ్ తో పర్మినెంట్ రోడ్లు వేస్తున్నాం. చంద్రబాబునాయుడు అంటే ఒక నమ్మకం, ఒక బ్రాండ్... స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాలే పెట్టుబడులకు ఉపకరిస్తున్నాయి. ప్రజలు ప్రతిపక్షానికి 11సీట్లు ఇవ్వడంతో ప్రజల మనోభావాలు పెట్టుబడిదారులకు అర్థమయ్యాయి. మాకు అన్ని జిల్లాలు సమానం. విశాఖపట్నం ఎకనమిక్ కారిడార్ ఉత్తరాంధ్ర అంతటినీ కవర్ చేస్తుంది. అనంతపురంలో ఎంఎస్ఎంఈ పార్కు ఏర్పాటుచేశాం.

### క్లస్టర్ బేస్డ్ అభివృద్ధిపైనే మా దృష్టిలి

మేము ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిపైన, ముఖ్యంగా క్లస్టర్ బేస్డ్ అభివృద్ధిపై దృష్టిపెట్టాం. ప్రతి క్లస్టర్ మాకు ముఖ్యమైనదే. సౌత్ ఆసియా ఫస్ట్ 158 క్యూబిక్ బిట్ కంప్యూటర్ జనవరిలో అమరావతి రాబోతోంది. తొలుత తాత్కాలికంగా విట్ లో ఏర్పాటు చేస్తున్నాం. క్వాంటమ్ కంప్యూటర్ ద్వారా విద్య, వైద్యరంగాల్లో చాలా మార్పులు వస్తాయి. పారిశ్రామిక ప్రగతిపై మాకు క్లియర్ రోడ్ మ్యాప్ ఉంది. విజనరీ లీడర్ చంద్రబాబుగారు 20 ఏళ్ల ముందుగా ఆలోచిస్తారు. ప్రజలు ప్రతిపక్షానికి 11 సీట్లు ఇవ్వడంతో ఇన్వెస్టర్లకు కాన్ఫిడెన్స్ వచ్చింది. అరాచక పాలనవల్లే వారికి ప్రజలు ప్రతిపక్ష హోదా కూడా లేకుండా చేశారు. అడ్డగోలుగా మాట్లాడటం వల్లే ప్రజలు అటువంటి తీర్పు ఇచ్చారు. పీపీఏలు రద్దుచేయడం వల్ల ఎంతో ఇబ్బందులు పడుతున్నాం. 10వేల కోట్ల అప్పు మనపై పడుతోంది. ఆ సమస్య ఎలా పరిష్కరించాలో అర్థంకావడం లేదు. పీపీఏలు రద్దుచేసి ప్రజలను ఇబ్బంది పెట్టారు. దీనివల్ల ఏపీ యువకులు, ప్రజలు నష్టపోయారు. రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. గత ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను సమీక్ష చేస్తున్నాం. మంచి నిర్ణయాలను కొనసాగిస్తున్నాం. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ వంటివి రద్దుచేశాం. విశాఖ స్టీల్ ప్లాంట్ ను కాపాడాలని మేం అడగడం వల్లే కేంద్రం రూ.13వేల కోట్ల రాయితీలు ఇచ్చింది. అయితే స్టీల్ ప్లాంట్ ను మరింత సమర్థవంతంగా నిర్వహించాల్సి ఉంది. ఏపీ గవర్నమెంట్ కూడా స్టీల్ ప్లాంట్ లో షేర్ హోల్డర్ అన్న విషయాన్ని మంత్రి లోకేష్ గుర్తుచేశారు.

# విశాఖలో విశ్వనాదం!

## 45 దేశాలు, 300 ప్రతినిధులు, 12 అంతర్జాతీయ సంస్థలు, 72 గ్లోబల్ స్పీకర్లు

## రూ.9.8 లక్షల కోట్ల పెట్టుబడులు, 7.5 లక్షల ఉద్యోగాలు



- **గూగుల్, ఆర్సెలర్ మిట్టల్, ప్రీమియర్ ఎనర్జీ వంటి దిగ్గజాలు ఏపీ వైపు**
- **16 నెలల్లో 120 బిలియన్ డాలర్ల ఇన్వెస్ట్మెంట్**
- **యువత కోసం 20 లక్షల ఉద్యోగ మిషన్**
- **"యువగళం"లో ఇచ్చిన హామీ.. హలో లోకేష్"లో ఆచరణ**
- **క్లస్టర్ బేస్డ్ డెవలప్‌మెంట్.. ప్రతి జిల్లాకు ప్రత్యేక పరిశ్రమ గుర్తింపు**
- **అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ, గోదావరిలో ఆక్వా హబ్, కర్నూలులో రెన్యూవబుల్ పవర్ సిటీ**
- **నారా లోకేష్ ఫోకస్.. అభివృద్ధి, పారదర్శకత, విజన్**
- **ప్రభుత్వం + ప్రజలు + పరిశ్రమలు = త్రివేణి సక్సెస్ మోడల్"**
- **2025లో ఏపీని "ఇండస్ట్రియల్ లీడర్ ఆఫ్ ఇండియా"గా నిలపాలన్న లక్ష్యం**
- **ఇది ఒప్పందాల సమ్మిట్ కాదు... అభివృద్ధి సమ్మిట్: లోకేష్**
- **డబుల్ ఇంజన్.. బుల్లెట్ స్పీడ్.. గ్లోబల్ సక్సెస్**
- **నవంబర్‌లో ప్రధాన పరిశ్రమలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు**
- **సీఐఐ పార్టనర్ షిప్ సమ్మిట్ సన్నాహక చర్యలపై మంత్రి నారా లోకేష్**

**అమరావతి, నవంబర్ 3(ఎల్లో సింగం):** విశాఖపట్నంలో ఈ నెల 14,15 తేదీల్లో పార్టనర్ షిప్ సమ్మిట్ ను ప్రతిష్టాత్మకంగా నిర్వహించబోతోన్నాం. ఈ సదస్సులో పెద్దఎత్తున పెట్టుబడి చర్చలు జరుగుతాయి. పారిశ్రామికవేత్తలతో పాటు పాలసీ మేకర్లు హాజరై రాబోయే పదేళ్లలో పారిశ్రామికరంగంలో ఎలాంటి మార్పులు రాబోతున్నాయి, అందులో భారత్, ఆంధ్రప్రదేశ్ పాత్ర ఏమిటి అనే అంశాలపై విస్తృతమైన చర్చలు జరుగుతాయని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ఈ నెల 14-15 తేదీల్లో విశాఖపట్నంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న పార్టనర్ షిప్ సమ్మిట్ - 2025 సన్నాహక ఏర్పాట్లపై మంత్రి లోకేష్ ఉన్నతస్థాయి సమీక్షించారు. ఈ సమావేశంలో రాష్ట్ర చిన్నతరహా పరిశ్రమల మంత్రి కొండపల్లి శ్రీనివాస్, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎక్సైజ్, గనులశాఖల మంత్రి కొల్లు రవీంద్ర, పరిశ్రమల శాఖ కార్యదర్శి ఎన్.యువరాజ్ పాల్గొన్నారు. అనంతరం మంత్రి లోకేష్ విలేకరులతో మాట్లాడుతూ... పార్టనర్ షిప్ సమ్మిట్ కు ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్, పీయుష్ గోయల్, అశ్వనీ వైష్టవ్ లాంటి కేంద్ర మంత్రులు హాజరు కానున్నారు. ఇప్పటివరకు 45దేశాల నుంచి 300మంది వివిధ రంగాల ప్రముఖులు, పారిశ్రామికవేత్తలు వస్తున్నట్లు మాకు సమాచారం ఉంది. సమ్మిట్ లో 12 మల్టీ లాటరల్ ఆర్గనైజేషన్స్, 72మంది ఇంటర్నేషనల్ స్పీకర్స్ పాల్గొంటారు. 48 స్పీకింగ్ సెషన్స్ లో సెక్టార్లవారీగా వివిధ అంశాలపై విస్తృతంగా చర్చలు జరుపుతాం. ఈసారి పార్టనర్ షిప్ సమ్మిట్ లో 410 ఎంవోయూలపై సంతకం చేయబోతున్నాం. వీటిద్వారా రూ.9.8లక్షల కోట్ల పెట్టుబడులు, 7.5లక్షల ఉద్యోగావకాశాలు రాబోతున్నాయి.

### యువగళంలోనే 20లక్షల ఉద్యోగాల హామీ

నేను యువగళం పాదయాత్రలో రాష్ట్రవ్యాప్తంగా 3,132 కి.మీ.లు నడిచాను. పాదయాత్ర సమయంలో జీడి నెల్లూరు నియోజకవర్గం శివారులో మోహన అనే తల్లిని కలిశాను. బోండాలు అమ్ముకుంటూ జీవనం సాగించే ఆమె భర్త మద్యానికి బలికాగా, కాయకష్టం చేసుకుని 30 ఏళ్లపాటు పిల్లలను పెంచి పెద్దచేసింది. తమ ఇద్దరి బిడ్డలకు ఉద్యోగాలు ఇస్తే చాలని ఆ తల్లి చెప్పింది. హలో లోకేష్ కార్యక్రమంలో కూడా యువతకు ఉద్యోగాలు కల్పిస్తే సమాజంలో అన్ని సమస్యలకు పరిష్కారం లభిస్తుందని చెప్పాను. కూటమి ప్రభుత్వం వచ్చాక 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని ఆనాడే హామీ ఇచ్చా. ఆ హామీని నెరవేర్చేందుకు మంత్రులందరం మిషన్ మోడ్ లో పనిచేస్తున్నాం. కేబినెట్ సబ్ కమిటీలో మంత్రులందరం కలసికట్టుగా పనిచేసి బెస్ట్ ఇన్ క్లాస్ పాలసీలను తీసుకువచ్చాం. దీనివల్ల గత 16నెలల్లో రాష్ట్రానికి పెద్దఎత్తున పరిశ్రమలు తరలివచ్చాయి. సరైన ఎకోసిస్టమ్ లేకపోవడం వల్లే రాష్ట్రానికి పరిశ్రమలు రావడం లేదని గుర్తించాం. తెలుగువారు ప్రపంచాన్ని శాసిస్తున్నా వారు స్థానికంగా పనిచేయకపోవడానికి అదే ప్రధాన కారణం. అందువల్లే పరిశ్రమలకు అనుకూలమైన వాతావరణాన్ని సృష్టించడంపై దృష్టిపెట్టాం. ఫలితంగా గత 16నెలల్లో 120 బిలియన్ డాలర్ల పెట్టుబడులు (రూ.10లక్షల కోట్లు) ఏపీకి వచ్చాయి. అనకాపల్లిలో ఆర్సెలర్ మిట్టల్ ద్వారా రూ.1.5లక్షల కోట్లు, దేశచరిత్రలో అతిపెద్ద ఎఫ్ డీఐ గూగుల్ 15 బిలియన్ డాలర్లు, నెల్లూరు జిల్లాలో బీపీసీఎల్ లక్ష కోట్లు, ఎన్టీపీసీ గ్రీన్ హైడ్రోజన్ 1.25లక్షల కోట్ల భారీ పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయి. డొమెస్టిక్ ఇన్వెస్టిమెంట్ లోనే కాకుండా ఎఫ్ డీఐలలో కూడా ఏపీ నెం.1గా నిలుస్తూ ముందుకు సాగుతోంది.

### స్పీడ్ ఆఫ్ డూయింగ్ విధానాల వల్లే పరిశ్రమల రాక

ఆంధ్రప్రదేశ్ లో అవలంభిస్తున్న స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాల వల్లే కంపెనీలు తమ పెట్టుబడులకు ఏపీని ఎంచుకుంటున్నాయి. పక్కరాష్ట్రాలు కూడా పోటీపడి ఇన్సెంటివ్స్ ఇస్తున్నా ఏపీ వైపు మొగ్గుచూపడానికి స్పీడ్ ఆఫ్ డూయింగ్ విధానాలే కారణం. టీసీఎస్, ప్రీమియర్ ఎనర్జీ, రెన్యుపవర్ వంటి భారీ కంపెనీలు అందువల్లే క్యూకట్టాయి. ఏపీలో అద్భుతమైన సీ కోస్ట్ లైన్ ఉంది. గ్రాండ్ కానియన్ ఆఫ్ ఇండియాగా పేరొందిన గండికోట ఉంది. సమర్థవంతమైన టాలెంట్ పూల్, పోర్టు లాజిస్టిక్ లింకేజి ఉంది. ఎంఎస్ఎంఈలను ప్రోత్సహిస్తున్నాం. పర్యాటక రంగంలో పెద్దఎత్తున పెట్టుబడులు వస్తున్నాయి. ఏపీకి భారీఎత్తున పెట్టుబడులు రావడానికి మూడు ప్రధాన కారణాలు ఉన్నాయి. అందులో మొదటిది అనుభవం కలిగిన సమర్థ నాయకత్వం గల ఏకైక రాష్ట్రం. చంద్రబాబు గారి లాంటి అనుభవం కలిగిన నేత మరే రాష్ట్రంలో లేరు. ఆయనకు నిరూపితమైన ట్రాక్ రికార్డు ఉంది. 1995లో ఆయన సీఎం అయిన దగ్గరనుండి ఎన్నో అద్భుతాలు సృష్టించారు. ఐఎస్ బీ, సత్యం, కియా వంటి ప్రతిష్టాత్మక సంస్థలు ఆయన నేతృత్వంలోనే వచ్చాయి. చంద్రబాబు గారి విజనరీ లీడర్ షిప్ వల్లే పారిశ్రామిక ప్రగతి సాధ్యమైంది. గతంలో శంషాబాద్ కు 5వేల ఎకరాలు ఎందుకు అని ఎగతాళి చేశారు. ఈరోజు తెలంగాణా ఆదాయంలో 12శాతం ఆదాయం ఎయిర్ పోర్టు వల్లే వస్తోంది. అటువంటి విజనరీ లీడర్ షిప్ ఈరోజు ఏపీకే సొంతం. 2వది డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కారు మనకు మాత్రమే ఉంది. కేంద్రంలో ప్రధాని మోడీజీ, రాష్ట్రంలో చంద్రబాబుగారి నేతృత్వంలో అభివృద్ధి పరుగులు పెడుతోంది. వారి సమన్వయం వల్లే గూగుల్ లాంటి భారీ పెట్టుబడి రాష్ట్రానికి వచ్చింది. మోడీ గారితోపాటు కేంద్రమంత్రులు నిర్మలా సీతారామన్, అశ్వనీ వైష్ణవ్ సహకరించారు. ఎన్ఎండీసీ స్లరీ పైప్ లైన్ కు కేంద్రం అనుమతించడంతో ఆర్సెలర్ మిట్టల్ సంస్థ రాష్ట్రంలో లక్షన్నర కోట్లు పెట్టుబడి పెట్టేందుకు ముందుకు వచ్చింది. 3వది రాష్ట్రంలో అనుసరిస్తున్న స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాలు. దీనివల్లే పెద్దఎత్తున పరిశ్రమలు, ఎంఎస్ఎంఈలు రాష్ట్రానికి క్యూ కడుతున్నాయి.

### అభివృద్ధి వికేంద్రీకరణే మా లక్ష్యంలి

రాష్ట్రంలో ప్రజాప్రభుత్వ లక్ష్యం అభివృద్ధి వికేంద్రీకరణ. క్లస్టర్ బేస్డ అభివృద్ధిపై దృష్టిసారించాం. అన్ని ప్రాంతాల సమగ్ర అభివృద్ధే మా ధ్యేయం. అందుకు అనుగుణంగానే అనంతపురం, చిత్తూరులో ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలు, కర్నూలులో రెన్యువబుల్ ఎనర్జీ, ప్రకాశం జిల్లాలో సీబీజీ, నెల్లూరులో డైవర్సిఫైడ్ ఇండస్ట్రీస్, అమరావతిలో క్యాంటమ్ కంప్యూటింగ్, ఉభయగోదావరి జిల్లాల్లో ఆక్వా, రిఫైనరీ, ఉత్తరాంధ్రలో ఫార్మా, మెడికల్ డివైస్, స్టీల్ సిటీ, డేటా సిటీలు ఏర్పాటవుతున్నాయి. ఇందుకు తగ్గట్లుగా ఆయా ప్రాంతాల్లో ఎకో సిస్టమ్ అభివృద్ధి చేస్తున్నాం. గూగుల్ 1 గిగావాట్ డేటా సెంటర్, సిఫీ సంస్థ 500 మెగావాట్ల డాటా సెంటర్ ఏర్పాటుకు ముందుకు వచ్చాయి. మా టార్గెట్ రాష్ట్రంలో 6 గిగావాట్ల డాటా సెంటర్లు ఏర్పాటు చేయడం. అందుకు అవసరమైన గ్రీన్ ఎనర్జీ, ఎకో సిస్టమ్ తీసుకురావాల్సి ఉంది. వర్టికల్, హారిజంటల్ ఇంటిగ్రేషన్ కు ప్రాధాన్యత నిస్తున్నాం. ఆస్ట్రేలియాకి వెళ్లివచ్చాక నాలుగు విదేశీ వర్సిటీలతో చర్చలు జరుపుతున్నాం. ఉభయగోదావరి జిల్లాల్లో ఆక్వా పరిశోధనలకు జేమ్స్ కుక్ యూనివర్సిటీతో, స్పోర్ట్స్ అభివృద్ధికి గ్రిఫిత్ వర్సిటీతో చర్చలు జరుపుతున్నాం. సోలార్ సెల్, క్వాంటమ్ వ్యాలీ అభివృద్ధికి కూడా ఇతర వర్సిటీలతో మాట్లాడుతున్నాం. ఈసారి మరింత వేగంగా అభివృద్ధి వికేంద్రీకరణ మా లక్ష్యం. పార్టనర్ షిప్ సమ్మిట్ లో 2.7లక్షల కోట్ల పెట్టుబడులు, 2.5లక్షల ఉద్యోగాలు కల్పించే సంస్థలకు భూమిపూజ చేయబోతున్నాం. ఈ సమ్మిట్ కేవలం ఒప్పందాల కోసమే కాదు...ఏపీ యువత ఆకాంక్షలు నెరవేర్చడమే మా లక్ష్యం. ప్రముఖమైన అన్ని సెక్టార్లలో లీడర్ షిప్ కంపెనీలు ఏపీ వైపు చూస్తున్నాయి. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన ప్రముఖ డేటా సంస్థలు ఏపీకి వస్తున్నాయి, స్టీల్, అల్యూమినియం, ఏఐ, ఆగ్రిటెక్, డ్రోన్ తదితర అన్నిరంగాల్లో ఏపీని అగ్రగామిగా నిలపాలన్నదే మా ధ్యేయం. విశాఖపట్నంలో నిర్వహించే కార్యక్రమాన్ని మేం త్రీవే పార్టనర్ షిప్ గా భావిస్తున్నాం. ప్రభుత్వం, ప్రజలు, పారిశ్రామిక సంస్థలు కలిసికట్టుగా ముందుకు సాగితేనే ఆంధ్రప్రదేశ్ అగ్రపథాన పయనిస్తుంది. నిన్న కూడా ముంబయిలో అనేకమంది పారిశ్రామికవేత్తలను కలిశాను. ఇప్పుడు ప్రతిఒక్కరూ ఏపీ వైపు చూస్తున్నారు. అయినా మేం సంతృప్తి చెందడం లేదు. అన్నిరంగాల్లో ఏపీని నెం.1 చేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

# దామాషా పద్ధతిలో బీసీ కార్పొరేషన్లకు నిధులు

- ●రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత
- ●బీసీ రక్షణ చట్టం రూపకల్పనకు ప్రణాళికలు
- ●త్వరలోనే కుట్టుమిషన్ల పంపిణీ
- ●ఆదరణ 3.0తో కుల, చేతివృత్తుల వారికి శాశ్వత ఉపాధి
- ●కార్పొరేషన్ చైర్మన్లకు అన్ని విధాలా ప్రాధాన్యం : మంత్రి సవిత
- ●భువనమ్మకు మంత్రి సవిత అభినందనలు

విజయవాడ : ఎల్లో సింగం

జనాభా దామాషా పద్ధతిలో ఆయా కార్పొరేషన్లకు నిధులు కేటాయించనున్నట్లు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టం చేశారు. బీసీ రక్షణ చట్టం రూపకల్పనకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని, ఇదే విషయమై ఇప్పటికే బీసీ మంత్రులతో సమావేశాలు సైతం నిర్వహించామన్నారు. త్వరలోనే కుట్టు శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు కుట్టు మిషన్లు అందజేయనున్నామని వెల్లడించారు. విజయవాడలోని గొల్లపూడి బీసీ భవన్ లో సోమవారం 10 వివిధ బీసీ కులాల కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్లతో మంత్రి సవిత ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా కులాల చేతివృత్తుల అభివృద్ధికి ఏవిధమైన ఆధునిక పరికరాలు అందజేయాలన్న అంశంపై వారి అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మంత్రి సవిత మాట్లాడుతూ, బీసీలను అన్ని రంగాల్లోనూ ముందంజలో నిలపాలన్న సంకల్పంతో టీడీపీ ఆవిర్భవించిందన్నారు. ఆనాడు అన్న ఎన్టీఆర్ బీసీల అభ్యున్నతికి ఎన్నో సంస్కరణలు తీసుకురాగా, ఆయన స్ఫూర్తితో పాలన సాగిస్తున్న సీఎం చంద్రబాబునాయుడు వెనుబడిన తరగతులకు అండగా నిలుస్తున్నారన్నారు. ఆదరణ పథకాన్ని తీసుకొచ్చి కుల, చేతివృత్తిదారులకు సీఎం చంద్రబాబు భరోసా ఇచ్చారన్నారు. 2014-19 మధ్య కాలంలో బీసీల సర్వతోముఖాభివృద్ధికి సీఎం చంద్రబాబునాయుడు ఎంతో పథకాలు అమలుచేశారన్నారు. అనంతరం వచ్చిన జగన్ బీసీల ద్రోహిగా మిగిలారన్నారు. బీసీలను అన్ని విధాలా అణగదొక్కారన్నారు. 2019-24 మధ్య వెనుకబడిన తరగతులు అన్ని విధాలా తీవ్రంగా నష్టపోయావన్నారు.

**కుల వృత్తులకు ఆధునిక పరికరాలు**

2024 ఎన్నికల్లో సీఎం చంద్రబాబు విజయం సాధించడంతో బీసీలకు మరోసారి మంచిరోజులు వచ్చాయన్నారు. బీసీలకు ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని సీఎం చంద్రబాబునాయుడు అమలు చేస్తున్నారన్నారు. చట్టసభల్లో బీసీలకు 33 శాతం రిజర్వేషన్ల కల్పించాలని అసెంబ్లీలో తీర్మానం చేసి అమలు కోసం కేంద్రానికి పంపామన్నారు. బీసీల రక్షణ చట్టం ఏర్పాటుకు ఇప్పటికే చర్యలు ప్రారంభించామన్నారు. బీసీ మంత్రులతో రెండు పర్యాయాలు సమావేశాలు సైతం నిర్వహించామన్నారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్ల కల్పనకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. రూ.1000 కోట్లతో ఆదరణ 3.0 పథకానికి శ్రీకారం చుట్టామన్నారు. ప్రస్తుత అభిరుచులకు అనుగుణంగా కుల, చేతివృత్తిదారులకు ఆదరణ 3.0 పథకం కింద ఆధునిక పరికరాలు అందజేయనున్నట్లు తెలిపారు. కుల, చేతివృత్తిదారులకు శాశ్వత ఉపాధే సీఎం చంద్రబాబు లక్ష్యమన్నారు.

**బీసీ బిడ్డల విద్యకు ప్రాధాన్యం**

అధికారంలోకి వచ్చిన నాటి నుంచి బీసీ బిడ్డల విద్యకు సీఎం చంద్రబాబు అధిక ప్రాధాన్యమిస్తున్నారని మంత్రి సవిత వెల్లడించారు. గత ప్రభుత్వం పెట్టిన డైట్, కాస్మోటిక్ ఛార్జీల బకాయిలను అధికారంలోకి రాగానే చెల్లించామన్నారు. హాస్టళ్ల మరమ్మతులకు రూ.20 కోట్లు మంజూరు చేశామని, ఇటీవల మరో రూ.60 కోట్లు అందజేశామని తెలిపారు. అన్ని హాస్టళ్లు, గురుకులాల్లో సీసీ కెమెరాలు, ఆర్వో ప్లాంట్లు, ఇన్వర్టర్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. బీసీ స్టడీ సర్కిళ్ల ద్వారా డీఎస్సీ, సివిల్ సర్వీసెస్ కోచింగ్ అందజేశామన్నారు. బీసీ కార్పొరేషన్ ద్వారా అందజేసిన కోచింగ్ ఎందరో బీసీ అభ్యర్థులు ఉపాధ్యాయులుగా నియమితులయ్యారన్నారు.

**బీసీ పాలక మండళ్లకు విధులు, నిధులు**

బీసీ పాలక మండళ్లను ఉత్సవ విగ్రహాల మాదిరిగా చూడకుండా వాటికి విధులు, నిధులు ఇవ్వాలని నిర్ణయించినట్లు మంత్రి సవిత వెల్లడించారు. దామాషా పద్ధతిలో ఆయా కార్పొరేషన్లకు నిధులు కేటాయించినున్నట్లు తెలిపారు. బీసీ కార్పొరేషన్ల చైర్మన్లకు సీఎం చంద్రబాబు త్వరలోనే తీపికబురు అందిస్తారని మంత్రి తెలిపారు.





**భువనమ్మకు మంత్రి సవిత అభినందనలు**

లండన్ లో ప్రతిష్టాత్మకమైన రెండు అవార్డులను మంగళవారం అందుకోనున్న నారా భువనేశ్వరికి మంత్రి సవిత అభినందనలు తెలియజేశారు. ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా చేస్తున్న సామాజిక సేవలను గుర్తిస్తూ లండన్ లోని ఇనిస్టిట్యూట్ ఆఫ్ డైరెక్టర్స్(ఐవోడీ) సంస్థ నారా భువనేశ్వరికి డిస్టింగ్విష్డ్ ఫెలోషిప్ 2025 అవార్డు ప్రకటించడం హర్షణీయమన్నారు. అదే వేదికపై ఎక్స్ లెన్స్ ఇన్ కార్పొరేట్ గవర్నెన్స్ విభాగంలో హెరిటేజ్ ఫుడ్ కు లభించిన గోల్డెన్ పీకాక్ అవార్డును కూడా ఎండీ హోదాలో భువనేశ్వరి అందుకోనున్నారన్నారు. ప్రపంచ కప్ గెలుచుకున్న మహిళా టీమిండియా జట్టుకు మంత్రి సవిత

# విశాఖ సమ్మిట్ లో 'టెక్స్ టైల్స్' ఎంవోయూ లు

## రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత

అమరావతి : ఎల్లో సింగం

ఈ నెల 14, 15 తేదీల్లో విశాఖలో జరగనున్న పార్టనర్ షిప్ సమ్మిట్ లో టెక్స్ టైల్స్ రంగంలో ఎంవోయూలు చేసుకోబోతున్నట్లు రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్. సవిత తెలిపారు. విశాఖ సమ్మిట్ లో ఓడీ ఓపీ స్టాళ్లు ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలోని తన ఛాంబర్ లో రాష్ట్ర చేనేత, జౌళి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సోసిడియా, ఇండస్ట్రీస్ కార్యదర్శి యువరాజ్, చేనేత, జౌళి శాఖ కమిషనర్ రేఖారాణితో మంత్రి సవిత సోమవారం సమావేశమయ్యారు. పార్టనర్ షిప్ సమ్మిట్ లో భాగంగా టెక్స్ టైల్స్ రంగంలో పెట్టుబడులకు పలు ఒప్పందాలు చేసుకోబోతున్నట్లు మంత్రి సవిత వెల్లడించారు. రాష్ట్రంలో ఏయే ప్రాంతాల్లో పెట్టుబడులు పెట్టడానికి ఆసక్తి చూపుతున్నారు... ఎంతమేర పెట్టుబడులు పెడుతున్నారో..? మంత్రి అడిగి తెలుసుకున్నారు.

**విశాఖ సమ్మిట్ లో స్టాళ్లు ఏర్పాటు**

విశాఖ సమ్మిట్ లో భాగంగా ఏపీ పెవిలియన్ ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి సవిత తెలిపారు. ఈ పెవిలియన్ లో ఇండీ ఓపీ స్టాళ్లు ఏర్పాటు చేయాలని నిర్ణయించామన్నారు. అందులో ఒక దానిలో ఓడీ ఓపీ అవార్డులు పొందిన వస్త్రాలను, కళా రూపాలను ఏర్పాటు చేయనున్నామన్నారు. మరో దాంట్లో అన్ని రకాల చేనేత దుస్తులు ప్రదర్శనకు ఉంచుతామన్నారు. ఈ కార్యక్రమంలో చేనేత, జౌళి శాఖాధికారులు తదితరులు పాల్గొన్నారు.



# అర్జీల పరిష్కారంలో అలసత్వాన్ని సహించను

## జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

విజయవాడ, ఎల్లో సింగం

ఆర్జీల పరిష్కారంలో అలసత్వాన్ని ఎట్టిపరిస్థితుల్లోను సహించబోనని పునరావృతం కాకుండా అర్జీలకు పరిష్కారం చూపాల్సిందేనని, అనుమతి లేకుండా గ్రీవెన్స్కు గైర్హాజరయితే చర్యలు తప్పవని కలెక్టర్ డా. జి. లక్ష్మీశ అధికారులను హెచ్చరించారు.పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసల్ సిస్టమ్ (పీజీఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా సోమవారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియలు ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక (గ్రీవెన్స్) ద్వారా సమస్యలు పరిష్కారం అవుతాయని ఆర్జీదారుడు పెట్టుకున్న నమ్మకానికి బలం చేకూర్చేవిధంగా ఆర్జీలను పరిష్కరించి ప్రభుత్వ ఆశయాన్ని నేరవేర్చాల్సిన భాధ్యత అధికారులపై ఉందన్నారు. ఆర్జీదారుడు ఎదుర్కొంటున్న సమస్యలపై అధికారులు దృష్టిపెట్టి పరిష్కార మార్గం చూపాలన్న కృతనిశ్చయంతో ఉన్నప్పుడే ఆర్జీల పరిష్కారం అవుతాయన్నారు. అధికారులను కలిసేందుకు శ్రమకోర్చి ఎంతో ఆశతో గ్రీవెన్స్ సెల్ను ఆశ్రయించేందుకు వస్తున్నారన్నారు.



# స్వర్గీయ ఎన్టీ రామారావు యుగ పురుషుడు

- ◆ తెలుగు వారి కీర్తి ప్రపంచానికి చాటిన ఘనుడు
- ◆ ఎన్టీఆర్ ఆశయాలు నేటి తరానికి ఆదర్శం కావాలి
- ◆ స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహావిష్కరణ సభలో మంత్రి సుభాష్





రామచంద్రపురం, ఎల్లో సింగం

స్వర్గీయ ఎన్టీఆర్ ఆశయాలే నేటి యువతకు స్ఫూర్తని, ప్రజలే దేవుళ్ళు సమాజమే దేవాలయంగా భావించి పరిపాలనలో ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చిన ఎన్టీఆర్ అందరికీ ఆదర్శప్రాయుడని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. రామచంద్రపురం కొత్తూరులో నూతనంగా ఏర్పాటు చేసిన నందమూరి తారక రామారావు కాంస్య విగ్రహాన్ని ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్,అనపర్తి ఎమ్మెల్యే నల్లమెల్లి రామకృష్ణారెడ్డి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ, మాజీ ఎంపీ చుండ్రు శ్రీహరి చౌదరి, కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత రాయ్, నియోజకవర్గ పరిశీలకులు కాకినాడ రామారావు తదితర నాయకుల సమక్షంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ను స్థాపించి రాష్ట్ర రాజకీయాల్లో పెను మార్పులు తీసుకొచ్చి, తెలుగు వారి కీర్తిని, గౌరవాన్ని ప్రపంచానికి సాటి చెప్పిన ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, విశ్వ విఖ్యాత నట సార్వభౌమ, పద్మశ్రీ నందమూరి తారక రామారావు ఆశయ సాధనలో నేటితరం ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. పేదల పెన్నిధిగా, అందరి అన్నగా స్వర్గీయ ఎన్టీఆర్ తీసుకొచ్చిన సంస్కరణలు చిరస్మరణీయమని అన్నారు. ఆ మహనీయుని స్మరించుకుంటూ విగ్రహం ఏర్పాటు చేయడం అభినందనీయమని స్థానిక సీనియర్ నాయకులు గరికపాటి సూర్యనారాయణ, గ్రామ పెద్దలను మంత్రి సుభాస్ ప్రత్యేకంగా అభినందించారు. ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్,ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి లు మాట్లాడుతూ పేదలకు కిలో రెండు రూపాయలకే బియ్యం, మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించడం గొప్ప నేత అన్నారు. కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ ఎన్టీఆర్ ఆశయాలను కొనసాగిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన రంజక పాలన అందిస్తున్నారన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా సంక్షేమ పథకాలు అమలు చేసిన ఎన్టీఆర్ సేవలు చిరస్మరణీయమన్నారు. పేదల పెన్నిధిగా, అందరికీ అన్నగా రాష్ట్ర ఖ్యాతిని ప్రపంచ దేశాల్లో ఇనుమడింప చేశారన్నారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గని కృష్ణ, మాజీ ఎంపీ చుండూరు శ్రీహరి చౌదరి లు మాట్లాడుతూ నందమూరి తారకరామారావు స్ఫూర్తితో ఆయన ఆశయాలు కొనసాగించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుంది అన్నారు. అభివృద్ధి సంక్షేమం సమపాళ్లలో చేపడుతూ ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చిన ఘనత కూటమి ప్రభుత్వాన్నిదన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు గరికపాటి సూర్యనారాయణ, కొమరిన వీర్రాజు, ఉండవెల్లి శివ, కొత్తపల్లి శ్రీనుబాబు, చందమామ వాసు, కవల నానాజీ, కంచుమర్తి బాబురావు, నారపురెడ్డి బలరాం, దంగేటి గౌరీ శంకర్, వీరబాబు, పెద్ద ఎత్తున అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వధ్యేయం

## ఎమ్మెల్యే మరియు రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్ పర్సన్ మిరియాల శిరీష దేవి






రంపచోడవరం ఎల్లో సింగం

ప్రజా సమస్యల పరిస్కారంలో ప్రాధాన్యత క్రమాన్ని బట్టి ముందుకు సాగుతామని రంపచోడవరం ఎమ్మెల్యే మరియు రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్ పర్సన్ మిరియాల శిరీష దేవి అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో సోమవారం ప్రజా సమస్యలపై దర్బార్ పార్టీ పరిశీలకులు కొల్లుబోయిన శ్రీనివాస్ యాదవ్ సౌజన్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతీ సమస్య పరిస్కారం చేసే దిశగా ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. అలాగే వివిధ గ్రామాల నుండి విచ్చేసిన అనేకమంది పలు సమస్యలపై విన్నవించగా వెంటనే సంభ%శీ%ధిత అధికారులకు చరవాణిలో మాట్లాడి వెంటనే పరిష్కారం చేయాలని సూచించారు. అలాగే పరిస్కారం కాని సమస్య ఉంటే ఎందుకు పరిస్కారం కాదో లబ్ధిదారునికి తెలియ జేస్తూ తనకు సమస్య పురోభివృద్ధిపై ఎప్పటికప్పుడు తెలియ జేయాలని సూచించారు. సాధ్యమైనంత వరకూ ప్రజలతో చాలా సక్రమంగా వ్యవహరిస్తూ పరిస్కారం చేయాలని సూచించారు. అలాగే తమ కార్యాలయాలకు వచ్చేవారికి మర్యాద పూర్వకంగా వ్యవహారం చేస్తూ కూటమి ప్రభుత్వానికి మంచి పేరు వచ్చేలా బాధ్యతా యుతంగా సాగాలని సూచించారు. కూటమి ప్రభుత్వం పూర్తి పారదర్శకంగా ఉంటుందని ఎలాంటి అపోహలకు ప్రజలు గురికావద్దని హితవు పలికారు. ఎలాంటి సమస్యలు ఉన్నా ముందుగా స్థానిక నాయకుల దృష్టిలో పెట్టి పరిస్కారం కాకపోతే తన దృష్టిలో పెట్టాలని సూచించారు. అలాగే అనేక మౌళిక సమస్యలపై పలు వినతులు స్వీకరించిన ఆమె త్వరగా పరిస్కారం అయ్యేలా చూస్తామన్నారు. కార్యక్రమంలో %ూవీజ% చైర్మన్ లోతా లక్ష్మణ రావు, రాష్ట్ర నూర్ భాషా కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ సుభానీ, రంపచోడవరం మండలం పార్టీ అధ్యక్షులు పెంటపాటి అనంత మోహన్,ఎటపాక %ూరాజూ% చైర్మన్ మాచినేని రాజేష్, వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు, పెనుబల్లి సాయి బాబు, బాచినేని మల్లేశ్వర రావు, నలజాల మధు, %చీూచీ% సూర్య నారాయణ, కిలారి ప్రసాద్, సంద్ర రఘు, పాయం దేవి, పూసం రాఘవయ్య, చేకూరి కృష్ణయ్య, గారపాటి శేఖర్, రాజవొమ్మంగి నుండి మాజీ సొసైటీ అధ్యక్షులు గణజాల తాతారావు, బారంగి అనుదీప్, చెక్కా పండు, వాసంశెట్టి గంగ, నమ్మి అప్పారావు, జెట్టి మధు, ముర్ల వీరబాబు, %ఖూాం% ప్రసాద్, చెక్క లోవరాజు, ఎలిశెట్టి భద్రరావు, తదితరులు పాల్గొన్నారు.

# శాఖధిపతులు స్వయంగా ప్రజల ఫిర్యాదులను పరిశీలించాలి

## -విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర




విజయవాడ,

శాఖాధిపతులే స్వయంగా ఫిర్యాదులను పరిష్కరించాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను ఈ సోమవారం ప్రధాన కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూమ్ లో కమిషనర్ ధ్యానచంద్ర నిర్వహించారు. జోనల్ కార్యాలయాలు మరియు సచివాలయాల్లో జరిగే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను ఈ సోమవారం జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో 17 ఫిర్యాదులు అందగా అందులో పట్టణ ప్రణాళిక సంబంధించినవి 6, ఇంజనీరింగ్ 5, పబ్లిక్ హెల్త్ 3, రెవిన్యూ 1, పి ఓ (యుసిడి) 1,హార్టికల్చర్ 1 మొత్తం కలిపి 17 ఫిర్యాదులను అందుకున్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ (జనరల్) ఏ. రవీంద్రరావు, అడిషనల్ కమిషనర్ (ప్రాజెక్ట్) డాక్టర్ డి చంద్రశేఖర్, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కే అర్జునరావు, జాయింట్ డైరెక్టర్ అమృత్ డాక్టర్ లత, డిప్యూటీ కమిషనర్ (రెవెన్యూ) జి. సృజన, ఎస్టేట్ ఆఫీసర్ ఎ. శ్రీధర్, చీఫ్ ఇంజనీర్ %ఱ/ఏ% పి సత్యకుమారి, బయోలజీస్ట్ కామేశ్వరరావు, డిప్యూటీ డైరెక్టర్ హార్టికల్చర్ చంద్రశేఖర్,డిఎఫ్ఓ మాల్యాద్రి, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ బి సోమశేఖర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# సమాజంలో కీలకమైన ఆయుధం విద్య

- ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్
- 4వ డివిజన్ ఎంపీపీ స్కూల్

**ఆధునీకరణ పనులు ప్రారంభం**





రాజమహేంద్రవరం :ఎల్లో సింగం

సమాజంలో అతి కీలకమైన ఆయుధం కేవలం ఒక విద్య మాత్రమేనని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. స్థానిక 4వ డివిజన్ రాజేంద్రనగర్‌లో రౌండ్ టేబుల్ ఇండియా వారి సీఎస్ఆర్ నిధులు రూ. 9 లక్షలతో ఎంపీపీ (సంఘం పాక స్కూల్) స్కూల్‌లో ఆధునీకరించిన పనులను ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ప్రారంభించారు. అనంతరం తాడేపల్లిగూడెం పరిశీలకులు నక్కా చిట్టిబాబు అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడారు. పాఠశాల పరిస్థితిని నక్కా చిట్టిబాబు తన దృష్టికి తీసుకురాగా మరమ్మతులు చేపట్టాలని ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకువెళ్లినట్టు తెలిపారు. అయితే సాంకేతిక కారణాల ఆ పనులు చేసేందుకు వీల్లేనందున తాను రౌండ్ టేబుల్ ఇండియా వారి సహకారాన్ని కోరగా వారు వెంటనే స్పందించి సదరు పాఠశాల శ్లాబ్ లీకేజ్‌లు, మరుగు దొడ్ల అభివృద్ధి తదతర పనులను రూ. 9 లక్షలతో చేపట్టారని అభినందించారు. పాఠశాల అనేది ప్రతి ఒక్కరిది అని అన్నారు. అటువంటి దానికి సమస్య వస్తే ప్రతి ఒక్కరూ స్పందించి సహకారం అందించేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. తాను శాసన సభ్యుడిగా ఎన్నికైన తరువాత నగరంలో మూడు స్కూళ్లను ఉన్నత పాఠశాలలుగా మార్చామని గుర్తు చేశారు. మోరంపూడి స్కూల్లో తరగతి గదులు నిర్మించాలని రౌండ్ టేబుల్ ఇండియా వారిని కోరగా అందుకు వారు అంగీకరించడం సంతోషించదగిన విషయమన్నారు. అలాగే మరిన్ని పాఠశాలల అభివృద్ధికి సహకారం అందిస్తామని వారు హామీ ఇచ్చారని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ తెలిపారు. గత పాలకులు పేదలకు ఉపయోగపడే కమ్యూనిటీ హాళ్లను సచివాలయాలుగా మార్చేశారని అయితే కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత సదరు కమ్యూనిటీ హాళ్లను పేదలకు అందుకు బాటులోకి తీసుకువచ్చేలా చర్యలు కమ్యూనిటీ హాళ్లను పేదలకు అందుకు బాటులోకి తీసుకువచ్చేలా చర్యలు చేపట్టిందని, త్వరలోనే ఆ కమ్యూనిటీ హాళ్లను ప్రారంభించనున్నామని తెలిపారు. నక్కా చిట్టిబాబు మాట్లాడుతూ సమస్యల పట్ల త్వరగా స్పందించి పరిష్కారం దిశగా ఆలోచనలు చేసే వ్యక్తి ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అని కొనియాడారు. తన వద్దకు సమస్య అంటూ వచ్చిన ప్రజలకు క్షణాల్లో పరిష్కారం చూపుతున్నారని, తన జీవితంలో ఇటువంటి నాయకుడు, ప్రజా ప్రతినిధిని ఎన్నడూ చూడలేదన్నారు. నగరాభివృద్ధి, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ఆయన పని చేస్తూ అందరి మన్నన్నలు పొందుతున్నారని అన్నారు. అలాగే కార్పొరేటర్‌గా పాఠశాలతో ఉన్న అనుబంధం, పాఠశాల అభివృద్ధికి చేసిన కృషిని ఈ సందర్భంగా వివరించారు. అనంతరం పాఠశాల అభివృద్ధికి కృషి చేసిన రౌండ్ టేబుల్ ఇండియా చైర్మన్ మోహన్, వైస్ చైర్మన్ వరుణ్ జెట్టి, సెక్రటరీ సూర్య, శ్రీనివాస్, ఆది శంకర్, తదితరులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కాశి నవీన్ కుమార్, బండారు శ్రీనివాస్, జక్కంపూడి అర్జున్, యాళ్ల శ్రీనివాస్, బుడ్డిగ రవి, గూటాల సంజీవ్, గుత్తుల రమేష్, అప్పిరెడ్డి కుమార్, బొట్టా వీరబాబు, శేఖర్, విద్య శాఖ అధికారులు, అధిక సంఖ్యలో స్థానిక మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# రైతు బలమే రాష్ట్ర బలం

## సూళ్లూరుపేటలో సహకార విజయోత్సవంలో ఎమ్మెల్యే డా. నెలవల విజయశ్రీ



దొరవారిసత్రం, ఎల్లో సింగం

సూళ్లూరుపేట నియోజకవర్గం అభివృద్ధి మార్గంలో మరో ముఖ్యమైన ఘట్టాన్ని నమోదు చేసుకుంది. ఈ రోజు దొరవారిసత్రంలోని నెల్లబల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (%ౄూజూ%) లో నిర్వహించిన ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఎమ్మెల్యే డా. నెలవల విజయశ్రీ ముఖ్య అతిథిగా పాల్గొని, కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఉదయం 11 గంటలకు ప్రారంభమైన ఈ వేడుకలో ప్రజల ఉత్సాహం వెల్లివిరిసింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, నియోజకవర్గంలోని మొత్తం 10 సహకార సంస్థల నియామకాలువిజయవంతంగాపూర్తయ్యా యని ప్రకటించారు. వీటిలో 2 వ్యవసాయ మార్కెటింగ్ కమిటీలు (%ూవీజ%), సూళ్లూరుపేట టౌన్ %ఖీూజూ%, అలాగే 8 %ౄూజూ% లకు చైర్మన్‌లు, డైరెక్టర్లు నియమించబడినట్లుతెలిపారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన చైర్మన్ శ్రీ ముప్పాళ్ల శ్రీహరి రెడ్డి, డైరెక్టర్లు సంచి విజయ్ కుమార్, మన్నేపల్లి సుబ్రహ్మణ్యంలకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. సహకార వ్యవస్థల బలోపేతం రైతు సమాజానికి బలాన్నిస్తుందని, ఈ నియామకాలు స్థానిక సంస్థలను మరింత శక్తివంతం చేస్తాయని ఆమె పేర్కొన్నారు.

ఎమ్మెల్యే కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ, పార్టీ కోసం కష్టపడ్డ, ప్రజలతో కలిసి నిస్వార్థంగా పనిచేసిన వారికే గౌరవ స్థానాలు లభిస్తాయని అన్నారు. కొన్ని సామాజిక సమతుల్యత కారణాల వలన కొందరికి పదవులు ఇవ్వలేకపోయినా, వారికి తగిన గుర్తింపు, గౌరవం తప్పకుండా అందిస్తామని హామీ ఇచ్చారు. మానవతా దృక్పథంతో పేద కుటుంబాలకు దుప్పట్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించి, ప్రజల మనసులు గెలుచుకున్నారు.

రైతు సంక్షేమంపై మాట్లాడుతూ, రైతు బలపడితే రాష్ట్రం బలపడుతుందని, ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం కట్టుబడి ఉందని అన్నారు. 'అన్నదాత సుఖీభవ' పథకం కింద సూళ్లూరుపేట నియోజకవర్గంలోని 26,563 మంది రైతులకు తొలి విడతగా రూ.18.1323 కోట్ల ఆర్థిక సాయం అందించామని తెలిపారు. మొత్తం మూడు విడతల్లో ప్రతి రైతుకి రూ.20,000 చొప్పున సాయం అందజేస్తున్నామని వివరించారు. రైతులు ఆర్థిక ఇబ్బందులు లేకుండా సాగు కార్యకలాపాలు విజయవంతంగా కొనసాగించేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుందని ఆమె పేర్కొన్నారు.కార్యక్రమం అనంతరం మీడియాతో మాట్లాడిన ఎమ్మెల్యే విజయశ్రీ దేశానికి గర్వకారణమైన రెండు చారిత్రక విజయాలపై హర్షం వ్యక్తం చేశారు. 42 సంవత్సరాల తర్వాత ఐసీసీ మహిళా వన్డే ప్రపంచ కప్ గెలుచుకున్న భారత మహిళా క్రికెట్ జట్టుకు ఆమె హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ఈ విజయం ప్రతి భారత మహిళకు ప్రేరణగా నిలుస్తుందని అన్నారు. అలాగే, శ్రీహరికోట నుండి ఇటీవల ఇస్రో విజయవంతంగాప్రయోగించిన%ూఎవీ3-వీ%5 రాకెట్ ద్వారా %జమీా%-03 ఉపగ్రహాన్ని కక్ష్యలోకి ప్రవేశపెట్టడం పట్ల ఇస్రో శాస్త్రవేత్తలకు ఆమె హృదయపూర్వక అభినందనలు తెలిపారు. "శ్రీహరికోట మన సూళ్లూరుపేట నియోజకవర్గంలో ఉండటం మాటిమాటికీ గర్వకారణం. ఈ విజయాలు మన ప్రజల ఆత్మవిశ్వాసాన్ని మరింత పెంచుతున్నాయి," అని ఆమె గర్వంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు, సహకార సంఘాల సభ్యులు, పార్టీ నాయకులు, అధికారులు, కార్యకర్తలు మరియు మీడియా మిత్రులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంలో కార్యక్రమం సాఫీగా నిర్వహించేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ఎమ్మెల్యే గారు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రజాస్వామ్యానికి మచ్చ పడిన ఎన్నికలు చివరికి న్యాయం గెలిచింది

## - బ్యాలెట్ స్లిప్‌ల ఫేక్ డ్రామా కోర్టు చివరగా నిజాన్ని నిలిపింది



2021 మార్చి 10న తిరుపతి మున్సిపల్ నగరపాలక ఎన్నికలు ప్రజాస్వామ్యానికి ఒక సవాలుగా నిలిచాయి. ఆ రోజున, ప్రజల హక్కులను రక్షించడానికి జరిగిన ప్రయత్నాలు, అదే సమయంలో కొన్ని అధికార పార్టీ నేతల అక్రమ చట్రాల కారణంగా సందేహాస్పదమైన పరిస్థితులను ఏర్పరచాయి. తిరుపతి శ్రీ వారి సమీపంలో జరిగిన ఈ ఎన్నికల్లో వైఎస్సార్సీపీ నాయకులు జగన్ మోహన్ రెడ్డి, కర్ణాకర్ రెడ్డి వారి బృందం నిర్వహించిన విధానం అనేక వ్యాఖ్యలకి దారి తెచ్చింది.ఎన్నికల రోజు, కొన్నికోట్ల ప్రాంతాల్లో ఓటర్ల హక్కులు గౌరవించబడకుండా, బ్యాలెట్ స్లిప్‌లు ప్యాకెట్లుగా పంపిణీ చేయబడ్డాయి. పోలింగ్ అధికారులు ప్రజాస్వామ్యాన్ని రక్షించాల్సినవారుగా ఉండడం బదులు, పార్టీ పక్షాన ప్రైవేట్ ఏజెంట్లుగా మారిపోయారు. ఒకే వ్యక్తి మూడు సార్లు ఓటు వేసిన సంఘటనలు కూడా ప్రజల దృష్టిలో వచ్చినా, అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించారు.అయితే, నిజానికి న్యాయం కోసం నిలబడిన వ్యక్తులు కూడా ఉన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు ు పార్లమెంట్ అధ్యక్షుడు, ప్రస్తుత ఏపీ యాదవ సంక్షేమ మరియు అభివృద్ధి సంస్థ చైర్మన్ నరసింహ యాదవ్ గారు, 2వ వార్డ్ కార్పొరేటర్ అభ్యర్థి శ్రీమతి జి. శాంతి గారు మరియు ఆమె భర్త జి. రామ యాదవ్ గారు ు బూత్‌లలో దొంగ ఓట్లను ప్రత్యక్షంగా గుర్తించి, అధికారులకు అప్పగించారు. ఫలితంగా, నిజానికి అనుగుణంగా చర్యలు తీసుకోవడం జరిగి, అక్రమ ఓట్లు పండించిన వారికి ఎదురుగా కేసులు నమోదు చేయబడ్డాయి.ఈ ప్రయత్నాలుప్రజాస్వామ్యాన్ని కాపాడటంలో కీలకంగా నిలిచాయి. అయితే, అధికార పార్టీకి ఇవి నచ్చలేదు. ఫలితంగా, నిజం చెప్పిన నాయకులపై "ఫేక్ కేసులు" వేసి వారిని న్యాయపరంగా వేధించడం జరిగింది. నాలుగేళ్ల పాటు ఈ తప్పుడు కేసులు కొనసాగినా, 2025 నవంబర్ 3న 4వ తిరుపతి అదనపు సివిల్ జడ్జి ఆ కేసులను పూర్తిగా తొలగించి, నిజానికి న్యాయం అయ్యిందని తీర్పు ఇచ్చారు.ఈ ఘటన ప్రజలకు స్పష్టంగా చెప్పేది ఏంటంటే: ప్రజాస్వామ్యం అంటే ప్రజల ఓటు, వారి హక్కులు మరియు నిజానికి పరిరక్షణ. 2021లో జరిగిన తిరుపతి ఎన్నికల్లో కొందరు నేతలు అక్రమ విధానాలు ప్రయత్నించినా, చివరికి కోర్టు నిజాన్ని రక్షించింది. నిజం చెప్పినవారు న్యాయం పొందారు, ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీసినవారికి ఇది ఒక పెద్ద పాఠం.

# భారత్ మహిళలకు తొలి ప్రపంచకప్

## -ఎమ్మెల్యే గోరంట్ల నివాసం దగ్గర మహిళా సంఘాల విజయోత్సవం





ఉత్కంఠభరితంగా సాగిన మహిళా క్రికెట్ ఫైనల్లో దక్షిణాఫ్రికాపై 52 పరుగుల తేడాతో భారత్ జట్టు విజయం సాధించి, మొట్టమొదటిసారిగా ప్రపంచ కప్ సాధించడం అభినందనీయమని రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి అన్నారు. రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి మజ్జి పద్మావతి ఆధ్వర్యంలో గోరంట్ల నివాసం దగ్గర సోమవారం విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. ఈసందర్భంగా కేక్ కట్ చేసి, బాణాసంచా కాల్చారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే గోరంట్ల మాట్లాడుతూ మహిళలు ఏ రంగంలోనూ తీసిపోరని ప్రపంచ కప్ సాధించడం ద్వారా నిరూపించారని అన్నారు. చివరి వరకు ఆటను వీక్షించానని, ఉత్కంఠంగా సాగిన ఆటలో మన అమ్మాయిలు సత్తా చాటుతూ ఎన్నో ఏళ్ల కలను సాకారం చేసారని ఆయన అభినందించారు. ముఖ్యంగా మన రాష్ట్రానికి చెందిన కడప బిడ్డ శ్రీ చరణి అద్భుత ప్రతిభ కనబరిచిందని ఎమ్మెల్యే గోరంట్ల పేర్కొన్నారు. రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి మజ్జి పద్మావతి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించడం దేశానికే గర్వ కారణమని, కూటమి ప్రభుత్వం మహిళల అభ్యున్నతికి కృషి చేస్తూ మహిళలు అన్ని రంగాల్లో ముందుకు వెళ్లే విధంగా ప్రోత్సహిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ మద్దా మణి, ముత్తబత్తుల విజయ, దండమూడి ప్రమీల, పిల్ల తనూజ, కొయ్యన కుమారి, మండ బిందు, బైరెత్తి సరోజిని, కుంచే కుమారి, కోటిపల్లి అమ్ములు, అనంతలక్ష్మి, బండి నాగమణి, పత్తి మంగ, బొమ్మిడి శ్రీదేవి, పాలపర్తి రత్నం తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ మెడికల్ కళాశాలను ప్రైవేటీకరణ చేయడానికి వ్యతిరేకంగా బనగానపల్లె లో

## 8న జరిగే బహిరంగ సభ జయప్రదం చేయండి ఏఐఎస్ఎఫ్

**నంద్యాల జిల్లా నవంబర్3, (ఎల్లో సింగం ప్రతినిధి )**

రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు ఎదుర్కొనే సమస్యలను పరిష్కరించాలని, కూటమి ప్రభుత్వం తీసుకొని వచ్చిన పిపిపి ప్రభుత్వ మెడికల్ కళాశాలను ప్రైవేటీకరణను ఆపాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఈ నేల 22 న ఇచ్చాపురంలో ప్రారంభమై బస్సు యాత్ర ఈ నెలలో నంద్యాల జిల్లా బనగానపల్లె పట్టణనికి వస్తున్న సందర్భంగా బనగానపల్లె పట్టణంలో నవంబర్ 8న విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని స్థానిక బనగానపల్లె పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో ఏఐఎస్ఎఫ్ మండల ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించడం జరిగింది .ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ బనగానపల్లె మండల కార్యదర్శి చందు గారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు విద్యార్థులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, పెండింగ్ లో వున్న 6,400 కోట్ల రూపాయల ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేసి విద్యార్థులకు సంబంధించిన సర్టిఫికెట్స్ వారికి అందించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని,ప్రభుత్వ మెడికల్ కళాశాలలను' పి.పి.పి.' విధానంలో ప్రైవేటీకరణ చేసే విధానాన్ని ఉపసంహరించుకోవాలన, మూసివేయబడ్డ పాఠశాలలను పునః ప్రారంభించా లినీ,ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థల ఫీజుల దోపిడిని అరికట్టాలినీ,పేద విద్యార్థులకు ఉన్నత పి.జి. విద్యను దూరం చేసే జీ. వో. నెం. 77ను రద్దు చేయాలి,కామన్ పి.జి. సెట్ విధానాన్ని రద్దు చేయాలనీ,రాష్ట్ర వ్యాప్తంగా విశ్వ విద్యాలయాల్లో ఖాళీగా వున్న 3480 ప్రొఫెసర్ పోస్టులను భర్తీ చేయాలనీ ప్రభుత్వ సంక్షేమ హాస్టల్స్ మౌలిక వసతులు కల్పించి, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా హాస్టల్ విద్యార్థులకు మెస్ ఛార్జీలు 3000/-కు పెంచాలి,ప్రతీ మండలంలో జూనియర్ కళాశాల, నియోజకవర్గంలో డిగ్రీ, పాలిటెక్నికల్, ఐటిఐ కళాశాలను నిర్మించాలి,నంద్యాల జిల్లాలో అగ్రికల్చర్ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలి పలు డిమాండ్స్ మీద ఈ నెల 8న బనగానపల్లె పట్టణంలో భారీ ఎత్తున విద్యార్థులు కలుపుకొని బహిరంగ సభ నిర్వహిస్తున్నాము కావున నియోజకవర్గ వ్యాప్తంగా పెద్ద ఎత్తున విద్యార్థులు వచ్చి విద్యావంతం చేయాలని వారు పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ బనగానపల్లి మండల ఉపాధ్యక్షులు రాజేష్, అలాగే, సంతోష్, షాషావలి, కిరణ్, నాయకులు తదితరు పాల్గొన్నారు...




# జర్నలిస్ట్ కిల్లాన మోహన్ బాబుకి ఘన నివాళులు....

## ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో సంతాప సభ -ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బేబినాయన

**బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-**



సీనియర్ జర్నలిస్ట్ రాజా కళాశాల అధ్యాపకులు కిల్లాన మోహన్ బాబు మృతి నేటి జర్నలిజానికి తీరని లోటు అని ఎమ్మెల్యే బేబినాయన అన్నారు. బొబ్బిలి పట్టణంలో సోమవారం సూర్య రెసిడెన్సిలో బొబ్బిలి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో సంతాప సభ ఏర్పాటు చేశారు. ఈ సంతాప సభకు బొబ్బిలి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కందుల శ్రీనివాసరావు (వాసు) అధ్యక్షతన జరిగిన సంతాప సభకు ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే బేబినాయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కిల్లాన మోహన్ బాబు (ఇంగ్లీష్ లెక్చరర్) బొబ్బిలి లో పాత్రికేయులుగా పనిచేసినప్పుడు ఎన్నో సలహాలు సూచనలు అందించే వారిని అన్నారు. ఆంధ్రభూమి పత్రికలో పనిచేసినప్పుడు దమ్మున్న విలేకరిగా పేరు ప్రఖ్యాతలు సంపాదించుకున్నారని ఎమ్మెల్యే బేబినాయన తెలియజేశారు. అలాగే సలహాలు ఇవ్వడంలోను, వార్తలు రాయడంలో ఆయనకి ఎవరు సాటి లేరని అన్నారు. అలాగే ఇప్పుడు పని చేస్తున్న విలేకరులు కొంతమంది ఆయె శిష్యులుగా పనిచేసేవారని ఇప్పుడు వారు పత్రికల్లో పెద్ద స్థాయిలో స్థిరపడ్డారని ఎమ్మెల్యే బేబినాయన గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ డైరెక్టర్ రౌతు రామమూర్తి నాయుడు, రోటరీ క్లబ్ చైర్మన్ జెసి రాజు, విద్యాసంస్థల అధినేత తూముల భాస్కరరావు, బొబ్బిలి టీడీపీ పట్టణ అధ్యక్షుడు గెంబలి శ్రీనివాసరావు, సుంకరి సాయి రమేష్, కె.విజయగౌరి, రాజా కళాశాల అధ్యాపకులు చోడగంజి రవి, జర్నలిస్టులు రవిశంకర్, కుందుల వాసు, ఆచారి, చుక్క జగన్, ఎలక్ట్రానిక్ , ప్రింట్ మీడియా జర్నలిస్టులు పాల్గొన్నారు..

# దివ్యాంగ విద్యార్థులకు లాప్ టాప్ ల అందజేత



**విజయవాడ, ఎల్లో సింగం**

విభిన్న ప్రతిభావంతుల, హిజ్రాల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో స్థానిక కలెక్టరేట్ లోని శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో దివ్యాంగ విద్యార్థులకు లాప్ టాప్ లను కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ అందజేశారు. రూ.1,40,000/- రూపాయల విలువైన నాలుగు ల్యాప్టాప్ లను పీహెచ్ డి, డిగ్రీ, బీటెక్ చదివే వినికిడి లోపం, కంటి చూపు సమస్య, శారీరక వైకల్యం గల విద్యార్థులకు అందజేశారు. ఉన్నత విద్య అభ్యసించే దివ్యాంగ విద్యార్థులకు ప్రభుత్వం తోడ్పాటు అందిస్తోందని, అందులో భాగంగా విద్యార్థులకు లాప్టాప్ లు అందజేశామని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ చెప్పారు. ఈ కార్యక్రమంలో శారీరక వైకల్యం గల విద్యార్థులకు అందజేశారు. ఉన్నత విద్య అభ్యసించే దివ్యాంగ విద్యార్థులకు ప్రభుత్వం తోడ్పాటు అందిస్తోందని, అందులో భాగంగా విద్యార్థులకు లాప్టాప్ లు అందజేశామని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ చెప్పారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ ఎస్. ఇలక్కియ, డిఆర్ఓ ఎం. లక్ష్మీనరసింహం, విభిన్న ప్రతిభావంతుల, హిజ్రాల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# డిగ్రీ కళాశాలల్లో "ముస్తాబు" అమలుకావాలి

- ఎంపీడీఓలు విద్యార్థుల విద్య, వైద్యంకు ప్రాధాన్యత ఇవ్వాలి
- ఖచ్చితమైన సమాచారంతో సమస్యకు పరిష్కారం
- ఇందుకోసం నిర్ణీత పట్టికను అందుబాటులోకి తెచ్చాం
- ఎట్టి పరిస్థితిల్లో అర్జీలు రీ ఓపెన్ కారాదు
- జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి




బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:- పార్వతీపురం మన్యం జిల్లాలో ముస్తాబు కార్యక్రమాన్ని కళాశాల విద్యార్థుల వరకు అమలుచేయాలని జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి ఎంపీడీఓలకు తెలిపారు. ప్రతీ విద్యార్థి ఆరోగ్యంగా ఉండాలంటే వ్యక్తిగత పరిశుభ్రత అవసరమని, అందుకు ముస్తాబు పక్కాగా అమలుకావాలని అన్నారు. ముస్తాబు సక్రమంగా జరుగుతున్నదీ, లేనిదీ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలకు వెళ్లి తనిఖీ చేయాలని అన్నారు. వాటితో పాటు కళాశాలలను సందర్శించి అక్కడ పారిశుద్యం, విద్యార్థుల ఆరోగ్యం, ఉపాధ్యాయులు విధిగా విధులకు వస్తున్నారా?, కళాశాల, పాఠశాల అభివృద్ధి కొరకు గుర్తించిన అంశాలను తెలియజేయాలని అన్నారు. శత శాతం విద్యార్థులకు డెంటల్ చెకప్ చేయిద్దామని, ఇందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని చెప్పారు. అవసరమైతే అక్కడే వైద్యం చేయిద్దామని కలెక్టర్ చెప్పారు. మా ఊరికి మలేరియా వచ్చిందిలి, డ్రైడే ఫ్రైడే కచ్చితంగా పాటించాలని అన్నారు. గ్రామంలో ఎక్కడా చెత్త కనిపించరాదని, అందుకు తగిన చర్యలు చేపట్టాలని అన్నారు. పారిశుధ్యంతో రోగాలు దరిచేరవని, అలాగే బంతి, చామంతి మొక్కల పెంపకంతో మలేరియాను నివారించవచ్చని సూచించారు. కావున వాటి పెంపకానికి ప్రాధాన్యతను ఇవ్వాలని పేర్కొన్నారు. రోడ్డు లేని గ్రామాలు, అంబులెన్సు వెళ్లలేని గ్రామాలు జిల్లాలో ఉండరాదని, అటువంటి గ్రామాలను గుర్తించి వివరాలు తమకు అందజేయాలని అన్నారు. రోడ్డు లేని గ్రామాల ఎంపికలో దిగువ స్థాయి సిబ్బంది ఇచ్చిన నివేదికల ఆధారంగా సమాచారం ఇవ్వవద్దని, క్షేత్రస్థాయిలో వాస్తవాలను పరిశీలించి తుది నివేదికను ఇవ్వాలని కలెక్టర్ స్పష్టం చేశారు. అయినప్పటికీ తప్పులు జరిగితే సంబంధిత ఎంపీడీఓలే బాధ్యత వహించాల్సి ఉంటుందని కలెక్టర్ హెచ్చరించారు.

పీజీఆర్ఎస్ ద్వారా అందిన అర్జీలకు కచ్చితమైన సమాచారంతో పరిష్కరించాలని కలెక్టర్ ఎంపీడీఓలకు తెలిపారు. ఇందుకోసం నిర్ణీత పట్టికను అందుబాటులోకి తెచ్చామని, ప్రతీ అధికారి ఈ పట్టిక రూపంలోనే వివరాలు అందజేయాలని అన్నారు. పీజీఆర్ఎస్ సమస్యల పరిష్కారంపై ఎంపీడీఓలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, సందేహాలు ఉంటే వాటిని నివృత్తి చేసుకోవాలని అన్నారు. ఎటువంటి పరిస్థితిల్లో అర్జీ రీఓపెన్ కారాదని, అయినప్పటికీ రీ ఓపెన్ అయితే సంబంధిత అధికారులను బాధ్యులు అవుతారని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఎస్డీసీ పి.ధర్మచంద్రా రెడ్డి, డ్వామా పీడీ కె.రామచంద్రరావు, డీఆర్డీఏ పీడీ ఎం.సుధారాణి, డీపీటీఓ పి.వెంకటేశ్వరరావు, గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఎ.విజయ శాంతి, ఈఈ మణి, ఏపీసి ఆర్.తేజేశ్వరరావు, ఎంపీడీఓలు, ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర పథకాలతో గిరిజనులకు మేలు

సీతంపేట నవంబర్ 3(ఎల్లో సింగం) కేంద్ర ప్రభుత్వ పథకాలైన పిఎం జన్మన్, ఆదికర్మయోగి, పిఎం జుగా పథకాలపైఐటిడిఎ పరిధిలోని పంచాయతీ సెక్రటరీలకు ఓరియంటేషన్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.సోమవారం ఐటిడిఎ మీటింగ్ హాల్లో నిర్వహించిన ఈ శిక్షణ కార్యక్రమంలో ఎఒ వి. సునీల్మాట్లాడుతూ కేంద్రప్రభుత్వ పథకాల ద్వారా గిరిజనులకు అధిక మేలు జరుగుతుందని, కావునఈ పథకాల్లో ఉన్న అంశాలపై పంచాయతీ కార్యదర్శులు పూర్తి అవగాహనతో ఉండాలన్నారు.గిరిజన గ్రామాల్లో అవసరమయ్యే మౌలిక వసతులపై శాఖల వారీగా యాక్షన్ ప్లాన్లు తయారుచేసుకోవాలన్నారు. గ్రామాల్లోని గిరిజనులతో సమావేశమై వారి గ్రామానికి అవసరమయ్యేవసతులను గుర్తించాలన్నారు. అదే విధంగా ఆరోగ్యానికి సంబంధించి జిల్లా మాస్టర్ ట్రైనీడాక్టర్ రవీంద్ర వైద్య విభాగానికి సంబంధించిన అంశాలపై పంచాయతీ కార్యదర్శులకుఅవగాహన కల్పించారు. డిప్యూటీ డిఇఒ రామ్మోహనరావు గిరిజన పాఠశాలల్లో పంచాయతీకార్యదర్శులు చేపట్టాల్సిన పనులపై పనులపై అవగాహన కల్పించారు. ఐటిడిఎ డిపిఒసతీష్ కుమార్ పిఎం జన్మన్, పిఎం జుగా,



కర్మయోగి పథకాల్లోని సాంకేతిక అంశాలపైఅవగాహన కల్పించారు. అన్ని విభాగాలకు సంబంధించిన అంశాలపై పంచాయతీ సెక్రెటరీలకుశిక్షణ ఇప్పించారు. కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ జేఇ సత్యం, హౌసింగ్ ఎఇ వెంకటేష్,విద్యుత్ శాఖ డిఇ రమేష్ ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారమే ప్రధాన ధ్యేయం

### రెవిన్యూ సమస్యలకు అత్యంత ప్రాధాన్యత

**జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి**



పార్వతీపురం ఎల్లో సింగం ప్రతినిధి : ప్రజా సమస్యల పరిష్కార వేదిక ( పీజీఆర్ఎస్ ) ద్వారా అందిన వినతుల పరిష్కారమే ప్రధాన ధ్యేయంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి అధికారులను ఆదేశించారు. రెవిన్యూ సమస్యలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, సాధ్యమైనంత వరకు అక్కడికక్కడే సమస్యలు పరిష్కారం చేయాలని కలెక్టర్ హితవు పలికారు. సమస్యల పరిష్కారంతో అర్జీదారులు సంతృప్తి చెందాలని, ఎట్టి పరిస్థితిల్లోనూ అర్జీలు రీఓపెన్ కారాదని అన్నారు.

## భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి

### గిరిజన స్వాభిమాన ఉత్సవాల ఆరంభం

**ఘనంగా ప్రారంభించిన పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు**




ఏలూరు జిల్లా ఎల్లో సింగం స్టాఫ్ రిపోర్టర్ నవంబర్ 3: భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి పురస్కరించుకుని, కె.ఆర్.పురం ఐటీడీఏ పరిధిలో ఈ నెల 1వ తేదీ నుండి 15వ తేదీ వరకు నిర్వహిస్తున్న గిరిజన స్వాభిమాన ఉత్సవాలను సోమవారం పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఘనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమం ప్రారంభంలో నిర్వహించిన 2కె రన్ ఉత్సాహంగా సాగి ఐటీడీఏ కార్యాలయం వద్ద ముగిసింది. అనంతరం ఎమ్మెల్యే బిర్సా ముండా మరియు ఇతర గిరిజన స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటాలకు పూలదండలు సమర్పించి, జ్యోతి ప్రజ్వలన చేసి ఉత్సవాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు గారు మాట్లాడుతూ భగవాన్ బిర్సా ముండా గిరిజన సమాజానికి స్ఫూర్తి ప్రదాత అని . ఆయన త్యాగాలు, పోరాట స్ఫూర్తి ప్రతి యువకుడికి ఆదర్శం అన్నారు. మన గిరిజన సంస్కృతి, గౌరవం, స్వాభిమానం కాపాడుకోవడంలో ఆయన చూపిన మార్గాన్ని మనం అనుసరించాలి,అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఏపీ ట్రేకర్ చైర్మన్ బొరగం శ్రీనివాస్, శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి, ఐటీడీఏ పీవో రాముల నాయక్, సర్పంచ్ ఉయికె బుజ్జియ్య, అధికారులు కూటమి నాయకులు పాల్గొన్నారు.




## అంతర్జాతీయ పోటీల్లో గెలుపొందిన వారికి సన్మానించిన ప్రభుత్వ విప్



పార్వతీపురం ఎల్లో సింగం ప్రతినిధి: అంతర్జాతీయ స్థాయి సౌత్ ఏషియన్ పోటీలు నేపాల్ లో జరిగిన క్రీడా పోటీల్లో 200మీటర్లు, 500 మీటర్లు, 5 కిలోమీటర్లు వాకింగ్ మరియు షాట్ ఫుట్, డిస్కో త్రో పోటీల్లో గుమ్మలక్ష్మీపురం మండలానికి చెందిన మండంగి శ్రీనివాసరావు, బిడ్డిక చంద్రరావు, మండంగి సోమేష్ సౌత్ ఏసియాన్ అంతర్జాతీయ క్రీడా పోటీల్లో పాల్గొని బంగారు, కాంస్య పతకాలు సాధించారు. వారికి సోమవారం నాడు ప్రభుత్వ విప్ మరియుకురుపాం నియోజకవర్గ ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి క్యాంప్ కార్యాలయంలో శాలువ కప్పి, ఘనంగా సన్మానం చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మీరు ఇలాంటి మరెన్నో క్రీడా పోటీలు పాల్గొని మరిన్ని క్రీడా పతకాలు సాధించి మన గుమ్మలక్ష్మీపురం మండలానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

# ఒప్పందం లో షరతులు ప్రకారం నడుచుకోనప్పుడు

## ప్రభుత్వం ఎందుకు జిందాల్ పై చర్యలు తీసుకోలేదు: ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు

రైతులకు న్యాయం జరిగే వరకూ పోరాడుతా : ఎమ్మెల్సీ రఘురాజు స్థానిక బొడ్డవర లో జరిగిన పత్రికా విలేఖరుల సమావేశం లో స్థానిక సంస్థల %మీాజ% శఇందుకూరి రఘు రాజు మాట్లాడారు. ఈ సందర్భంగా రఘు రాజు గారు మాట్లాడుతూ జిందాల్ కి భూములు ఇచ్చి మోసపోయిన రైతులు గత 136 రోజులు గా నిరసనలు,నిరాహార దీక్షలు చేస్తున్నారని తెలిపారు. భూములు అన్ని జిందాల్ కి కన్వేయన్సు డీడ్ మాత్రమే చేసారు అని ఆ భూములన్ని ఇప్పటకి ప్రభుత్వ రికార్డ్ ల పరంగా ప్రభుత్వ భూములు, అసైన్డ్ భూములు గానే ఉన్నాయి అని గౌరవ కలెక్టర్ కోర్టు లో దాఖలు చేసిన కౌంటర్ లో పొందుపరిచిన విషయం అందరూ గమనించాలి అని అన్నారు.కన్వేయన్స్ డీడ్ లో ఉన్న షరతులు నెరవేరకపోతే భూములు వెనక్కి ఇవ్వాలి అని ఉన్నా సరే ,మరి ఆ షరతులు అన్ని విస్మరించి ప్రభుత్వము మరియు అధికారులు జిందాల్ కంపెనీ కి వెన్ను దన్ను గా నిలబడి రైతులకి ఎందుకు వెన్నుపోటు పొడుస్తున్నారని అన్నారు.కలెక్టర్ గారు దాఖలు చేసిన కౌంటర్ లో 2009 నుండి 10,900 రూపాయిలు వేతనాలు ఇచ్చారు అనడం అవాస్తవం అని , నిజానికి 2262 రూపాయిల తో మొదలు పెట్టి కొంచెం కొంచెం గా పెంచారు అని, అవి కూడా సక్రమంగా ఇవ్వలేదంటూ తన దగ్గర ఉన్న బ్యాంకు స్టేట్మెంట్ ల ను విలేఖరుల ముందుంచారు. కంపెనీ లో షేర్ లు గురించి ,ఇల్లు పోయినా భూమి పోయినా ఉద్యోగం మొదలుగు %=�డ=% ప్యాకేజి లో వివరాలకి అసలు సమాధానమే ఇవ్వలేదని, దీని బట్టి వాస్తవాలను గమనించాలని అన్నారు. %=�డ=% ప్యాకేజి పూర్తి గా అమలు చేయలేదని కలెక్టర్ దాఖలు చేయడం తో త్వరలోనే రైతుల కు న్యాయం జరుగుతుంది అని అన్నారు.గ్రామసభలు జరిగాయి జిందాల్ కి భూములు ఇవ్వడానికి ప్రజలు ఒప్పుకున్నారు అనడం లో వాస్తవం లేదని అసలు గ్రామసభలు ఎక్కడ జరిగాయి , గ్రామసభల మినిట్స్, అజెండా, హాజరు ఎక్కడ అని ప్రశించారు? ఈ విషయం పై సమాచార హక్కు చట్టం ద్వారా ముత్యాల సన్యాసిరావు గారు సమాచారం కోరితే అటువంటి సమాచారం ఏం లేదని ఇచ్చారు అంటూ తన దగ్గర ఉన్న సమాచార హక్కు చట్టం ద్వారా లభించిన సమాచారాన్ని విలేఖరుల ముందు ఉంచారు.పరిశ్రమల ఏర్పాటు చేయాలి అంటే పర్యావరణ అనుమతులు తీసుకోవాలి అని అటువంటి అనుమతులు ఏవి కూడా లేకపోవడం చాలా ఆశ్చర్యము కలిగిస్తుంది అని అన్నారు.కన్వేయన్సు డీడ్ లో ఇచ్చిన వాటిని ఒక జి.ఓ ద్వారా మార్చడం కుదరదని , కావున 2023 లో %మీావీజు% పార్క్ కొరకు ఇచ్చిన జి.ఓ చెల్లదు అని స్పష్టం చేసారు. 18 సంవత్సరాల క్రితం అల్యూమినియం పరిశ్రమ ఏర్పాటు చేస్తామని చెప్పి, నేడు గ్రీన్ ఆరంజ్ కేటగరీ ల కి చెందిన పరిశ్రమ లు మాత్రమే పెడతాం అని చెప్పడం నమ్మశక్యం గా లేదని, దానికి ఎన్విరాన్మెంట్ క్లియరన్సు ఎలా ఇచ్చారని ప్రశించారు. 18 సంవత్సరాల క్రితం ఇక్కడ పేద రైతుల భూములు కాజేయాలని కంపెనీ పేరు తో నాటకం ఆడి భూములు లాక్కోన్నారన్నారు. కలెక్టర్ గారు 17 సంవత్సరాల తర్వాత భూములు కోసం వచ్చారు అన్న మాటలకి మూడు సంవత్సరాల తర్వాత కంపెనీ పెట్టనప్పుడు %మీాఖ% ప్రకారం భూములు తిరిగి



ఇవ్వలి కదా,బాక్సైట్ ఒప్పందం రద్దు తర్వాత అయినా ప్రభుత్వం చర్యలు తీసుకోకుండా ఏం చేసింది అని ప్రశ్నిస్తూ, రైతులు నాటి నుండి భూముల సాగులోనే ఉన్నారు అన్నారు. %=డ=% ప్యాకేజి ప్రకారం 90 మందికి ఉద్యోగాలు ఇవ్వాలి అని కౌంటర్ లో ఉంది అని దానికి సమాధానం ఏమిటని, షేర్ ల మాట ఏమిటని ప్రశించారు.ఈ విషయాలు అన్ని పరిశీలిస్తే త్వరలోనే రైతుల కు అనుకూలంగా న్యాయస్థానం నిర్ణయం తీసుకుంటుంది అని ఆశాభావం వ్యక్తం చేసారు.ఇన్ని రోజుల గా జరుగుతున్న రైతుల పోరాటం లో న్యాయం ఉందన్న విషయం ప్రజలు గమనించారు అని ,ప్రభుత్వం ద్రుష్టి పెట్టకపోవడం దురదృష్టం అని అన్నారు.గతం లో భూమి పూజ జరిగినప్పుడు రైతులు కోరితే భూమి పూజ ఆపారని, మరి ఇప్పుడు కూడా రైతుల ఇష్ట ప్రకారమే ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని అన్నారు.భూమి పూజ లు జరిగితే న్యాయస్థానం లో పిటిషన్ ఆగిపోదు అని , న్యాయం జరిగే వరకూ పోరాడుతామని స్పష్టం చేసారు.

## మన దేశ మహిళల సత్తాను ప్రపంచానికి చాటారు : యార్లగడ్డ

గన్నవరం, :

భారత మహిళా క్రికెట్ జట్టు ప్రపంచకప్ గెలవటం ద్వారా మన దేశ మహిళల సత్తాను ప్రపంచానికి చాటి చెప్పారని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ భారత మహిళా క్రికెట్ జట్టును కొనియాడారు. మహిళల క్రికెట్ ప్రపంచ కప్ టోర్నమెంట్లో సత్తా చాటిన మన దేశ మహిళా క్రికెట్ జట్టును యార్లగడ్డ సోమవారం ఓప్రకటన లో అభినందించారు. లీగ్ దశలో పరాజయాలు ఎదురైనా కుంగిపోకుండా జట్టులోని క్రీడాకారులు అందరూ సమిష్టిగా కృషి చేసి ఈ ఘనత సాధించారని, వీరి పోరాటపటిమ దేశంలోని యువతకు, మహిళలకు స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు. అన్ని రంగాల్లో దూసుకుపోతున్న దేశంలోని మహిళా శక్తికి ఈ విజయం ప్రతీకగా నిలుస్తుందని, ఈ విజయంతో ప్రపంచ పటంలో మరోసారి మన దేశ మహిళల ఖ్యాతి



ఇనుమడించిందన్నారు. ఇదే రీతిలో విజయాలు సాధిస్తూ ప్రపంచంలోనే మేటిజట్టుగా కొనసాగాలని ఎమ్మెల్యే వెంకట్రావ్ ఆకాంక్షించారు.

## సీఎం సహాయ నిధి.. పేదలకు పెన్నిధి

**సీతంపేట నవంబర్ 3(ఎల్లో సింగం)**



సీఎం సహాయ నిధి పేదలకు పెన్నిదని ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ అన్నారు. వీరఘట్టం మండలకేంద్రంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో పాలకొండ నియోజకవర్గ పరిధిలోని సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు సోమవారం ఎమ్మె ల్యే జయకృష్ణ చెక్కులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యం పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగా సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు అందిస్తున్నారన్నారు. ఈ నేపథ్యంలో వీరఘట్టం సిగడ వీధికి చెందిన ఉంద్రాళ్ళు హిమశ్రీకి రూ,45,330 మరియు పాలకొండ మండలం గొట్ట మంగళపురం గ్రామానికి చెందిన బెజ్జిపురం భారత్ కి రూ,12,300 రూపాయల చెక్కులను ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ అందజేశారు. చెక్కులు అందుకున్న వారు మాట్లాడుతూ వైద్య సహాయం కోసం సీఎం చంద్రబాబు అందించిన నిధులు తమకు అందేలా కృషి చేసిన ఎమ్మెల్యే జయకృష్ణ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తుఫాను ప్రభావిత పంటలపై చర్యలకు అధికారులతో ప్రభుత్వ విప్

## ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య సమీక్ష..



**నందిగామ, :ఎల్లో సింగం రిపోర్టార్**

ఇటీవల తుఫాను కారణంగా పంటలు దెబ్బతిన్న నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే శ్రీమతి తంగిరాల సౌమ్య గారు వ్యవసాయ శాఖ అధికారులతో సమావేశమయ్యారు. రైతుల నష్టాలను అంచనా వేయడం,తగిన పరిహారం అందించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ఈ సమావేశంలో ఆమె సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య గారు మాట్లాడుతూ, తుఫాను ప్రభావంతో పాడైన ప్రత్తి, మొక్కజొన్న, పెసలు వంటి ప్రతి పంటను రైతు వారీగా నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే రంగు మారిన వరినీ సైతం ప్రభుత్వం కొనుగోలు చేయాలని స్పష్టమైన సూచనలు జారీ చేశారు.నియోజకవర్గంలోని



రైతులు మార్క్ఫెడ్ ద్వారా పెసలు మరియు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా మొక్కజొన్న కొనుగోలు త్వరితగతిన ప్రారంభించాలన్న అభ్యర్ధనను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చినట్లు అధికారులు తెలిపారు. దీనిపై తంగిరాల సౌమ్య సానుకూలంగా స్పందించి, సమస్యను వ్యవసాయ శాఖ మంత్రివర్యులు శ్రీ అచ్చెన్న నాయుడు కి ఫోన్ ద్వారా వివరించారు.మంత్రివర్యులు రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించే దిశగా చర్యలు తీసుకునే విధంగా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య తెలిపారు. తుఫాను ప్రభావంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రతి రైతు పట్ల ప్రభుత్వం పూర్తి స్థాయిలో అండగా ఉంటుందని ఆమె హామీ ఇచ్చారు.

## విభిన్న ప్రతిభావంతుల సేవా సంఘం ఆధ్వర్యంలో

## రాజంపేట జిల్లా కేంద్రం చేయాలని ర్యాలీ

**రాజంపేట నవంబర్, 3 (ఎల్లో సింగం ప్రతినిధి)**



విభిన్న ప్రతిభావంతుల సేవా సంఘం ఆధ్వర్యంలో రాజంపేట జిల్లా కేంద్రం చేయాలని రాజంపేట ఆర్టీసీ బస్టాండ్ మొదలగుని పాత బస్టాండ్ నుంచి సబ్ కలెక్టర్ ఆఫీస్ వరకు ర్యాలీ చేపట్టారు.ర్యాలీ అనంతరం రాజంపేట సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఏవోకి రాజంపేట జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేయాలనీ వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా రాజంపేట విభిన్న ప్రతిభావంతుల సేవా సంఘం అధ్యక్షుడు అబ్దుల్ ఖాదర్ మాట్లాడుతూ రాజంపేటలో ఎప్పటి నుంచో ఐఏఎస్ హెూదా కలిగి ఉందని అదేవిధంగా రాజంపేటలో రవాణా సౌకర్యం,నీటి వనరులు,ఖనిజ సంపద,ప్రైవేటు యూనివర్సిటీ, అన్నమయ్య జన్మస్థలం అనేక వాటికి పుట్టినిల్లు రాజంపేట అని తెలిపారు.అన్ని వసతులు కలిగిన రాజంపేటను జిల్లా చేయాలని డిమాండ్ చేస్తున్నాము అని తెలిపారు. ఈ ర్యాలీలో దివ్యాంగుల క్రికెట్ క్రీడాకారుడు శివకోటి, ఉపాధ్యక్షుడు ఖాదర్బాషా, చంద్రశేఖర్,పుల్లంపేట అధ్యక్షుడు సుబ్బనరసారెడ్డి, కృష్ణ,సెక్రెటరీ వెంకట ప్రసాద్ వివిధ మండల విభిన్న ప్రతిభావంతులు అధ్యక్షులు పాల్గొన్నారు.

# నిస్వార్థ సేవలే కారుణ్య సంస్థ లక్ష్యం...

## కారుణ్య ఫౌండేషన్ నూతన కమిటీ నియామకం

బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-

అభాగ్యులకు,పేదలకు నిస్వార్థంగా సేవలం దించటమే కారుణ్య సంస్థ లక్ష్యమని ఫౌండే షన్ వ్యవస్థాపక చైర్మన్ జె సి రాజు అన్నారు.సోమవారం సంస్థ కార్యాలయంలో చైర్మ న్ జె సి రాజు కారుణ్య సంస్థ సభ్యులతో నూతన కమిటీ నియామక ప్రక్రియ కార్యక్ర మాన్ని నిర్వహించారు.ఈ నూతన కమిటీకి వ్యస్థాపక చైర్మన్ జె సి రాజు, ఉపాధ్యక్షు లు గా నాగురు రమేష్.కార్యదర్శిగా సి హెచ్ జె ప్రవీణ్ కుమార్. సంయుక్త కార్యదర్శిగా కె రామకృష్ణ,కోశాధికారిగా ఏ చిన్నారావు,లీడ్ ఆర్గనైజర్ గా డేవిడ్ జె విక్టర్,ట్రస్టీ లుగా పి వి ఏ మెర్సీ బాయ్, పి వి విమల కుమారి లను సభ్యులుగా ఎంపిక చేశారు.కార్యవర్గ సభ్యులుగా జి సిహెచ్ జి శర్మ, అర్ ఎన్ రా జు.కృష్ణ మోహన్. యుగంధర్.సోమేశ్వరరా వు లను నియమించారు.ఈ సందర్భంగా జె సి రాజు మాట్లాడుతూ గత 15 సంవత్సరా లుగా




కారుణ్య సంస్థద్వారా ఎన్నో సామాజి క సేవాకార్యక్రమాలు నిర్వహిస్తున్నామని , నమ్మకమైన సేవా సంస్థగా,నిస్వార్థ సేవలు అందించే సంస్థగా సమాజంలో గుర్తింపు పొందిన సంస్థ కారుణ్య ఫౌండేషన్ అని అన్నారు.కమిటీ ప్రతినిధులు సభ్యులు నిస్వార్ధసేవలు అందించాలని కోరారు.ఈ సమావేశంలో సభ్యులు శంకరరావు,చంద్ర రావు, అశోక్, శ్రీనివాసరావు ,కిషోర్ తదిత రులు పాల్గొన్నారు...

# గుండాలకొనలో భక్తుల కోసం ప్రత్యేక వైద్య శిబిరం

## కార్తీక సోమవారం సందర్భంగా చిట్వేల్ పీహెచ్సీ ఆధ్వర్యంలో ఆరోగ్య సేవలు





చిట్వేల్, నవంబర్ 3 ఎల్లో సింగం ప్రతినిధి

రైల్వే కోడూరు నియోజకవర్గం పరిధిలోని చిట్వేల్ మండలంలో కార్తీక మాసం రెండవ సోమవారం సందర్భంగా ప్రముఖ పుణ్యక్షేత్రం గుండాలకొనలో భక్తుల రద్దీ భారీగా పెరిగింది. భక్తుల సౌకర్యార్థం మరియు వారి ఆరోగ్య భద్రతను దృష్టిలో ఉంచుకుని, చిట్వేల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్సీ) ఆధ్వర్యంలో ఆలయ పరిసరాల్లో ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేశారు.

**-నిరంతర సేవలు:**

డాక్టర్ అబ్దుల్ వకీల్ అన్సారీ ఆదేశాల మేరకు మరియు హెల్త్ సూపర్‌వైజర్ ఇస్మాయిల్ బాషా పర్యవేక్షణలో ఈ శిబిరం నిర్వహించబడింది.వైద్య సేవలు శిబిరంలో భక్తులకు అవసరమైన ప్రథమ చికిత్సలు అందించడంతో పాటు, ఉచితంగా మందులను పంపిణీ చేశారు.తక్షణ ఏర్పాట్లు: భక్తుల తాకిడి అధికంగా ఉండటంతో, వైద్య బృందం నిరంతరంగా సేవలు అందిస్తూ, ఎవరైనా భక్తులు అస్వస్థతకు గురైతే తక్షణమే చికిత్స అందించేందుకు అన్ని ఏర్పాట్లు చేసింది.

**-పాల్గొన్న సిబ్బంది:**

ఈ సేవా కార్యక్రమంలో ఏఎన్ఎం సి. రాజమ్మ, ఎంఎల్‌హెచ్‌పీలు సుభాషిణి, హరిత, అలాగే ఆశా కార్యకర్తలు భారతి, భాగ్యలక్ష్మి పాల్గొని భక్తులకు వైద్యసేవలు అందించారు.ఒకవైపు అన్నదాన కార్యక్రమాలు, భజన-కీర్తనలు ఉత్సాహంగా సాగుతుండగా, మరోవైపు వైద్యశిబిరం సేవలు అందుబాటులో ఉండటం పట్ల భక్తులు మరియు స్థానిక ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.

# తెలుగుదేశం పార్టీ సమన్వయ కమిటీ సమావేశాలు శరవేగంగా కొనుసాగుతునుంది

కుప్పం నవంబర్3ఎల్లోసింగం

కుప్పం మండలం గుడ్లనాయనపల్లి, జరుగు పంచాయతీ పార్టీ సమన్వయ కమిటీసమావేశంనిర్వహించడమైనది, ప్రతి నెలా గ్రామ సమన్వయ కమిటి సమావేశాలు తప్పనిసరి అన్ని గ్రామ పంచాయతీ ల్లో జరగాలి..గ్రామ సచివాలయాల్లో , ప్రజలకు అందుబాటులో అధికారులతోపాటు నాయకులు వుండాలి పంచాయతి సమన్వయకమిటి సభ్యులు రోజు కు ఇద్దరు చొప్పున,సచివాలయాల్లో వుండాలిఅదికారుల పట్ల,ప్రజల పట్ల, గౌరవ మర్యాదలు తో వ్యవహరించాలిఅన్ని బూత్ లలో పార్టీ చేరికలు పై దృష్టి సారించాలి...కార్యక్రమానికి, ప్రభుత్వ విప్ డా.కంచర్ల శ్రీకాంత్,పి.సి. సాంబశివం,%వఇవీర్రా, ాా%.రామచంద్ర %ఖాూణాూ, వీవఎఎవతీ%,జి.ప్రేమ్ కుమార్ ఎపిఐఐసి డైరెక్టర్, కుప్పం ప్రభుత్వ ఆసుపత్రి వైస్ ఛైర్మన్ భాగ్యలక్ష్మి త్రిలోక్, మురళి రెస్కో డైరెక్టర్లు,శ్రీనివాసులు,క్లస్టర్%అఅఎష్ఘుతీస్త్రవ% ,సుబ్బు, యూనిట్ ఇన్చార్జ్ , మురళి ,రెస్కో డైరెక్టర్లు,సంతోష్,సర్పంచ్,వేడి, కో క్లస్టర్ ,కో యూనిట్ జనార్ధన్, పంచాయతీ పార్టీ అధ్యక్షులు, బాలాజీ, కుమార్, సీనియర్ నాయకులుతెలుగుదేశం పార్టీ కుటుంబ సబ్యులు అందరు పాల్గొన్నారు.





# కరాటే పోటీలలో విజయం సాధించిన నవభారత్ విద్యార్థులు

విజయవాడ రూరల్, నవంబరు 03 :

విజయవాడ రూరల్ మండల, ముస్తాబాద్ గ్రామంలో ఆదివారం నాడు జరిగిన అస్మాకప్ నేషనల్ ఓపెన్ కుంగ్ ఫు మరియు కరాటే ఛాంపియన్షిప్ పోటీలలో పాల్గొన్న తమ విద్యార్థులకు నలుగురికి వెండి పథకాలు మరియు 11 మందికి కాంస్య పథకాలు మొత్తం 15 పథకాలు సాధించినట్లు నవభారత్ హై స్కూల్ ప్రిన్సిపల్ షేక్ ఇమామ్ తెలియజేశారు. వెండి పతకాలు సాధించిన విద్యార్థులు హనీ, సుమశ్రీ, సౌమ్యశ్రీ, సోఫియా మరియు కాంస్య పథకాలు సాధించిన విద్యార్థులు, మాన్విత లక్ష్మి, దివ్య, రేష్మ, షేక్ మున్నాఫ్, మనోజ్, మెర్సీ, మేము సుకీర్త రెజీనా, బెన్నీ, సఫ్రీన్, స్నేహలత. విద్యార్థులను ట్రైన్ చేసిన వ్యాయామ ఉపాధ్యాయులు లూఫాస్ పాల్ కి అభినందనలు తెలియజేశారు. ఈ



కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ షేక్ జఖీరా సుల్తానా ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# 9 న శిష్టకరణాల సంఘం పిక్నిక్

రాజాంఎల్లోసింగం

ప్రాంతీయ శిష్టకరణ సంక్షేమ సంఘం కార్తీక సమారాధన ఈ నెల 9 వ తేదీ ఆదివారం స్థానిక పాలకొండ రోడ్డులోని శ్రీ అయ్యప్ప స్వామి వారి గుడి సమీపంలో మామిడితోటలో జరుగునని సంఘం నాయకులు కల్లేపల్లి శ్రీనివాసరావు తెలిపారు. ఆ రోజు ఉ దయం 8.30 గంటల నుండే కార్యక్రమాలు ప్రారంభమవుతాయని చెప్పారు. సాంస్కృతిక కార్యక్రమాలతోపాటు వివాహ పరిచయవేదిక నిర్వహించనున్నట్టు వెల్లడించారు. కావున సభ్యులంతా కుటుంబీకులతో కలిసి హాజరై ఈ కార్యక్రమాన్నివిజయవంతం చేయాలని కోరారు.

# కంచరాంలో ఇంటింటా చెత్త సేకరణ పరిశీలణ



రాజాం, ఎల్లోసింగం

మండలంలోని కంచరాం గ్రామంలో ఇంటింటా చెత్త సేకరణ నుడిప్యూటీ ఎంపిడిఓ వి. శ్రీనివాసరావు సోమవారం పరిశీలించారు. ప్రజలకు తడిచెత్త, పాడిచెత్తపై అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు.

# ఇంటి పన్ను వసూళ్లు చేపట్టండి - ఎంపిడిఓ



రాజాం ఎల్లో సింగం

మండలంలోని పంచాయతీ కార్యదర్శులు ఇంటి పన్నుల వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎంపిడిఓ ఆనందరావు, డిప్యూటీ ఎంపిడిఓ వి. శ్రీనివాసరావు అన్నారు. -సోమవారం మండల పరిషత్ కార్యాలయంలోసచివాలయాల కార్యదర్శులతో నమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో జరుగు తున్న తాగునీటి సరఫరా, శానిటేషన్, స్వామిత్వ లపై ్ల సమక్ష జరిపారు. అనంతరం ఇళ్ల పన్నులు వసూళ్ల చేపట్టాలనిస ఇంటి పన్నుల వసూళ్లపై ముమ్మరం చేయాలని వారన్నారు.

# నక్కలపల్లి శ్రీ భవానీశంకర ఆలయంలో భక్తి శోభ



చిట్వేల్, నవంబరు 3 ఎల్లో సింగం ప్రతినిధి

రైల్వే కోడూరు నియోజకవర్గంలోని నక్కలపల్లి శ్రీ భవానీశంకర ఆలయంలో కార్తీక మాస ద్వితీయ సోమవారాన్ని పురస్కరించుకొని భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం రుద్రాభిషేకం, పంచామృతాభిషేకం ఘనంగా నిర్వహించగా, అనంతరం స్వామివారికి విభూది అలంకరణ చేశారు. “ఓం నమశ్శివాయ” నినాదాలతో ఆలయ ప్రాంగణం మార్మోగింది.భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి స్వామివారి దివ్యదర్శనం పొందారు. ఈ సందర్భంగా బాలకిషోర్ బాబు దంపతుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం, అభిషేకం నిర్వహించగా, గ్రామ ప్రజలు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# సిఐటియు 18వ అఖిల భారత మహాసభలు

## సిఐటియు జిల్లా అధ్యక్షులు కె.సురేష్ పిలుపు



**రాజాం వంగర ఎల్లో సింగం**
వంగర మండల వీఆర్ఏ సంఘం సమావేశం వై.అప్పలస్వామి అధ్యక్షతన సోమవారం జరిగింది.ఇందులో సీఐటీయూ నాయకులు సురేష్, విశ్వనాథం పాల్గొన్నారు. మహసభల పోస్టర్ ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు కే.సురేష్ మాట్లాడుతూ సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ (సిఐటియు) 18వ అఖిల భారత మహాసభలు 2025 డిసెంబర్ 31 నుండి 2026 జనవరి 4 వరకు పారిశ్రామిక కేంద్రమైన విశాఖపట్నంలో మొట్టమొదటిసారిగా జరుగుతున్నాయని.ఈ మహాసభలకు కోటిమంది కార్మికులకు, ఉద్యోగులకు ప్రాతినిధ్యం వహించే కాశ్మీరు నుండి కన్యాకుమారి వరకు దేశం నలుమూలల నుండి 2000 మంది కార్మిక నాయకులు ప్రతినిధులుగా హాజరు కాబోతున్నారుఅని. 2026 జనవరి 4న లక్షలాది కార్మికులు, ఉద్యోగులుతో మహాప్రదర్శన, బహిరంగసభ జరగనున్నాయనిఈ మహాసభలను జయప్రదం చేయావలసినదిగా విజ్ఞప్తి చేస్తున్నాము. స్వాతంత్ర్యోద్యమ వారసత్వంలో 1970 “ఐక్యత – పోరాటం” నినాదంతో పుట్టి పెరిగిన సిఐటియు చారిత్రాత్మక రైల్వే పోరాటం నుంచి నేటికీ కొనసాగుతున్న విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ వ్యతిరేక పోరాటం వరకూ అన్ని పోరాటాల్లోనూ అగ్రభాగాన నిలిచింది.నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను 4 లేబర్ కోడ్స్ మార్చి కార్మికులను కట్టుబానిసలుగా మార్చటానికి పూనుకున్నాయి. 8 గంటల పనిదినాన్ని 13 గంటలకు పెంచుతూ అసెంబ్లీలో చట్టం చేసారు. ప్రభుత్వరంగ సంస్థలను కారు చౌకగా కార్పొరేట్ కంపెనీలకు కట్టబెడుతున్నారు. పని అనిమరొక వైపు నిత్యావసర వస్తువులు, పెట్రోలు, డీజిల్, గ్యాస్ మొదలైన వాటి ధరలు నిరంతరం పెంచుతున్నారు. అనివిద్యా, వైద్యంను పూర్తిగా వ్యాపారమయం చేసారు.అనిజిల్లాలో మూతపడిన పరిశ్రమలు తెరిపించాలి..వీఆర్ఏలకు తెలంగాణ మాదిరిగా ఆంధ్రప్రదేశ్లో కూడా వీఆర్ఏ లకు పేస్కేల్ అమలు చేయాలి.అటెండర్, వాచ్మెన్,డ్రైవర్ పోస్టులు భర్తీ చేయాలిఅని..నామినీలను వీఆర్ఏలకు గుర్తించి.ఉద్యోగ భద్రత,ధరలకు అనుగుణంగా జీతాలు పెంచాలని,నైట్ డ్యూటీలు పేరుతో వీఆర్ఏలకు ఇబ్బందిలకు గురిచేయడం అన్యాయంఅని రాష్ట్ర సీసీఎల్ఏ ఇచ్చిన ఆదేశాలను జిల్లాలో అమలు చేయాలని సిఐటియు పోరాడుతున్నది.దేశ సమైఖ్యత, సమగ్రతల కోసం మత సామరస్యం కోసం నికరంగా పోరాడుతున్నది.భారత రాజ్యాంగం రక్షణ, లౌకికతత్వం కోసం కృషి చేస్తున్నది. “మా దేహం ముక్కలైనా–ఈ దేశాన్ని ముక్కలు కానివ్వం” అనే నినాదంతో దేశభక్తితో కార్మికులు, ప్రజల పక్షాన నిలబడుతున్నది సిఐటియు. ఇంతటి మహోన్నతమైన వారసత్వం, ఆశయం కలిగిన సిఐటియు 18వ అఖిల భారత మహాసభలు విశాఖపట్నంలో జరగటం ఆనందించదగ్గ విషయం.కావున ఈ మహాసభలు జయప్రదానికి కార్మికులు పెద్ద ఎత్తున కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నాయకులు వై. అప్పలస్వామి, పి.విశ్వనాథం, దుర్గారావు,దాలప్పుడు,భాస్కరరావు,శ్రీనివాసు,రమణమ్మ, గౌరమ్మ తదితరులు పాల్గొన్నారు.

# చదువుతో పాటు నైపుణ్యం ముఖ్యం: ప్రధానోపాధ్యాయులు దుర్గరాజు

## చిట్వేల్ జెడ్పీహెచ్ఎస్‌లో వృత్తి విద్యా నైపుణ్య పోటీలు - 13 మంది జిల్లా స్థాయికి ఎంపిక





**చిట్వేల్, నవంబర్ 3ఎల్లో సింగం ప్రతినిధి**
నేటి సమాజంలో విద్యార్థులు కేవలం చదువుకే పరిమితం కాకుండా, వివిధ నైపుణ్యాల యందు శిక్షణను పెంపొందించుకోవాలని చిట్వేల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (జెడ్పీహెచ్ఎస్) ప్రధానోపాధ్యాయులు లిలిబి. దుర్గరాజు విద్యార్థులకు సూచించారు.రాష్ట్ర ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆదేశాల మేరకు, పాఠశాలలోని విద్యార్థులకు లిలివృత్తి విద్య నైపుణ్య పోటీలను నిర్వహించారు.

**–పోటీల నిర్వహణ**
పాఠశాలలో అందుబాటులో ఉన్న వృత్తి విద్య విభాగానికి చెందిన ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఫుడ్ ప్రాసెసింగ్, మరియు ఎలక్ట్రానిక్స్ ట్రేడ్‌లలో ఈ పోటీలు జరిగాయి.వృత్తి విద్య ఉపాధ్యాయులు చిన్న బాబు, రఫీ, నాగమణి 9వ మరియు 10వ తరగతి విద్యార్థులకు శిక్షణ ఇచ్చి, పోటీలకు సిద్ధం చేశారు.దుర్గరాజు మాట్లాడుతూ, నైపుణ్యాభివృద్ధి పోటీలు వ్యక్తిత్వ వికాసానికి, ప్రావీణ్యానికి దారితీసే మార్గాలని, ఇవి ప్రతి విద్యార్థిలో దాగివున్న ప్రతిభను వెలికి తీయడంలో సహాయపడతాయని తెలిపారు. వృత్తి విద్య ఉపాధ్యాయులు మాట్లాడుతూ, విద్యార్థులు చదువుతో పాటు వృత్తి విద్యా కోర్సులలో నైపుణ్యాలను పెంపొందించుకోవడం ద్వారా భవిష్యత్తులో వివిధ రంగాలలో రాణించవచ్చని పేర్కొన్నారు.

**–జిల్లా స్థాయికి ఎంపికైన విజేతలు**
పాఠశాల స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన మొత్తం 13 మంది విద్యార్థులుజిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు.విభాగం అంశం/విజేతలు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఎన్. బృంద, సి. దీక్ష, ఎన్. జాహ్నవి (ఫైర్‌వాల్ నెట్‌వర్కింగ్), పి. భవ్య, ఎస్. గాయత్రి (లోకల్ ఏరియా నెట్‌వర్కింగ్). ఎలక్ట్రానిక్స్ జి. రిహాన్, ఎస్. ముజాహిద్, జె. రక్షిత, జి. వైష్ణవి. ఎఫుడ్ ప్రాసెసింగ్ జై. హర్షిత, పి. బావాని, ఎన్. నవిత, కె. చేతన. పాఠశాల స్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెడల్స్ బహూకరించి అభినందనలు తెలిపారు. జిల్లాస్థాయి నైపుణ్యాభివృద్ధి పోటీలు ఈ నెల 7వ తేదీన రాయచోటి నందు నిర్వహించబడతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సుభాష్ చంద్రబోస్, వెంకటరమణ, సోఫియా, విజయలక్ష్మి, సుజాత, సుహాసిని, శిల్పకళ, పెంచలయ్య, ప్రవీణ్ కుమార్, మధు, ఈశ్వర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించిన ఎన్,ఎస్,ఎస్ విద్యార్థినిలు



**రాయచోటి నవంబర్ 3, (ఎల్లో సింగం ప్రతినిధి)**
స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ 1 ఆధ్వర్యంలో ఏడవ రోజు భాగంగా స్వచ్ఛ భారత్ కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రాంగణం,పరిసర ప్రాంతాలు శుభ్రపరిచే కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ఎన్,ఎస్,ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ పి,జ్యోతి మాట్లాడుతూ శుభ్రత మన ఆరోగ్యానికి పునాది అని,ప్రతి ఒక్కరూ రోజువారీ జీవితంలో శుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలి అని చెప్పారు.ప్రిన్సిపాల్ విద్యార్థుల సేవా భావాన్ని ప్రశంసిస్తూ,ఇలాంటి కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు.కార్యక్రమంలో జీ,వెంకటరమణ,ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు,సిబ్బంది,అధ్యాపకులు,పాల్గొన్నారు.

# ఎనికేపాడులో పొదిలి శ్రీను బాబు జన్మదిన వేడుకలు

## పారిశుద్ధ్య కార్మికులకు వస్త్ర దానం



**విజయవాడ రూరల్, ఎల్లో సింగం**
ఎనికేపాడు గ్రామ పంచాయతీ తెలుగుదేశం 12వ వార్డ్ నెంబర్ పొదిలి శ్రీను బాబు జన్మదినాన్ని పురస్కరించుకుని సోమవారం నాడు పారిశుద్ధ్య కార్మికులందరికీ నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. సమాజ సేవలో నిరంతరం శ్రమిస్తున్న కార్మికులకు గౌరవ సూచకంగా ఆయన ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.శుభాకాంక్షలు తెలిపిన ప్రముఖులు ?శ్రీను బాబు చేసిన ఈ సేవా కార్యక్రమాన్ని గ్రామ పెద్దలు, నాయకులు అభినందించారు. ఈ సందర్భంగా ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా గ్రామ ప్రెసిడెంట్ రాచమల్ల పూర్ణ, కోనేరు పెదబాబు, కోనేరు చినబాబు, నారాయణరావు, జనసేన విజయవాడ రూరల్ మండల అధ్యక్షులు పొదిలి దుర్గారావు, ఎంపీటీసీ గంగుల శ్రీను, వార్డు నెంబర్లు జైపాల్, జిల్లా మహిళా అధ్యక్షురాలు పొదిలి లలిత, ఎనికేపాడు పంచాయతీ సెక్రటరీ విద్యాధర్, సచివాలయం సిబ్బంది, అంగన్వాడీ, డోక్రా సభ్యులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.శ్రీను బాబు మరిన్ని మంచి కార్యక్రమాలు చేస్తూ ముందుకు సాగాలని పలువురు ఆకాంక్షించారు.

# విద్యార్థినులకు అందిస్తున్న భోజనం నాణ్యత

## శుభ్రత,వంటశాల పరిశీలించిన స్కూలు చైర్మన్ మురళి




**నందలూరు నవంబర్ 3,(ఎల్లో సింగం ప్రతినిధి)**
ఆడపూరు అంబేద్కర్ గురుకులపాఠశాలలో ఉదయం తినే అల్పాహారంనీ స్కూల్ చైర్మన్ ఇరువురి మురళి పరిశీలించారు.విద్యార్థులకు అందిస్తున్న భోజనం నాణ్యత, శుభ్రత,వంటశాల నిర్వహణపై సమగ్ర పరిశీలన జరిపి సిబ్బందికి సూచనలు ఇచ్చారు.విద్యార్థినులు భోజనంతో సంతృప్తిగా ఉన్నారో లేదో కూడా తెలుసుకున్నారు.స్కూల్ చైర్మన మురళి మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్యం కోసం పరిశుభ్రమైన,పోషకాహారంతో కూడిన భోజనం ఇవ్వడం ప్రతి స్కూల్ బాధ్యత అని తెలిపారు.భవిష్యత్తులో కూడా ఈ కార్యక్రమం పర్యవేక్షణ నిరంతరం కొనసాగుతుందని చెప్పారు.ముఖ్యంగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కూడా భోజన నాణ్యతపై దృష్టి పెట్టాలని చైర్మన్ సూచించారు.

# దిలీప్ కుమార్, శిరీష దంపతులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే విజయ్ చంద్ర



**పార్వతీపురం ఎల్లో సింగం ప్రతినిధి:**
సీతానగరం మండలంబక్కుపేట గ్రామానికిచెందిన టిడిపి నాయకులు ప్రెసిడెంట్ గొట్టాపు అప్పారావు మేనల్లుడు వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్రగారు పాల్గొన్నారు. ఆ దంపతులను ఆశీర్వదించి నిండు నూరేళ్ళు సుఖశాంతులతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్యే గారితో పాటు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతులు అధైర్య పడవద్దు.... అండగా ఉంటాం

## పంటనష్టాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా

### వర్షం కారణంగా దెబ్బతిన్నపొలాలను పరిశీలించిన ఎమ్మెల్యే కూనంనేని



**భద్రాద్రి కొత్తగూడెం నవంబర్ 3( ఎల్లో సింగం ప్రతినిధి) :**
కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలోని సుజాతనగర్ మండలంలో మొంథా తుఫాన్ ప్రభావంతో కురిసిన భారీ వర్షాలు, వరదలతో వేలాది ఎకరాల పంటలు దెబ్బతిన్నాయని విషయాన్ని తెలుసుకుని దెబ్బతిన్న పంట పొలాలను ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుతో కలిసి టిపిసిసి జనరల్ సెక్రెటరీ నాగాసీతారాములు పరిశీలించారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భారీ వర్షాలు, వదల కారణంగాజరిగిన పంటలనష్టంపై అధికారులు సర్వే చేసిప్రభుత్వానికి పూర్తి నివేదిక అందజేయాలని అధికారులను ఆదేశిస్తూ ,ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి నష్టపరిహారాన్ని పంపిణీ చేసే విధంగా కృషి చేస్తానని ఆయన అంటూ అధైర్య పడకండి అండగా ఉంటామని రైతులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్. కె. సాబీర్ పాషా, , తహసీల్దార్ కృష్ణ ప్రసాద్, ఎంపిడివో భారతి, వ్యవసాయశాఖ అధికారిని నర్మదా,మండల అధికారులు , సిపిఐ కాంగ్రెస్ పార్టీ నాయకులు స్థానిక రైతులు పాల్గొన్నారు.

## పలు శుభకార్యములకు హాజరయిన రాష్ట్ర ప్రధానకార్యదర్శి నాగాసీతారాములు



**భద్రాద్రి కొత్తగూడెం నవంబర్ 3 (ఎల్లో సింగం ప్రతినిధి:**
కొత్తగూడెం నియోజకవర్గం , పాల్వంచ పట్టణం లోని సంజయ నగర్ కాలనీ నందు ప్రముఖ కాంట్రాక్టర్ ఉడుత.కృష్ణ నూతన గృహప్రవేశం వేడుకకు హాజరయి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. పాల్వంచ మండలం లోని పెద్దమ్మతల్లి గుడి వద్ద రేగళ్ళకు చెందిన కంటెం.శ్రీహరి-రాధిక దంపతుల కుమారుడు సాయిరాం వెడ్స్ సంకీర్తన వివాహ విందు వేడుకు హాజరయి నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగినది.
ఈ కార్యక్రమాలలో కొత్తగూడెం సొసైటీ చైర్మన్ మండే. వీరహనుమంతరావు, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ బరపటి. వాసు,కంటెం. శ్రీను, ప్రసాద్, వల్లపు యాకయ్య,కుక్కల.సాంబయ్య, గంటా. సత్యం, బొబ్బాల.వెంకట్ యాదవ్,బొల్లం.హరీష్,రవీందర్,రాజు,సాగర్ మరియు బంధుమిత్రులు పాల్గొన్నారు.

# సత్తుపల్లి జెవిఆర్ఓసి బాయి బాట పట్టిన ఎండి రజాక్

## సమస్యలను తెలియజేసిన ఉద్యోగులు డిఎల్ఆర్ కార్మికులు



**భద్రాద్రి కొత్తగూడెం నవంబర్ 3 (ఎల్లో సింగం ప్రతినిధి:**
కొత్తగూడెం ఏరియా సత్తుపల్లి జేవియర్ ఓపెన్ కాస్ట్ లో ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్ శ్రీ జనక్ ప్రసాద్ గారి ఆదేశాల మేరకు కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ శనివారం బాయి బాట కార్యక్రమం నిర్వహించారు. జేవియర్ ఓపెన్ కాస్ట్ పిట్ సెక్రటరీ రామారావు గారి ఆధ్వర్యంలో రజాక్ బాయి బాట నిర్వహించి జేవియర్ ఓపెన్ కాస్ట్ ఉద్యోగుల సమస్యల గురించి తెలుసుకున్నారు తక్కువగా ఉన్న వివిధ డిపార్ట్మెంట్ ల మ్యాన్ పవర్ నియమించాలని కోరినారు హెమ్ స్పేర్ పార్ట్స్ తెప్పించి రిపేర్ చేయించాలని అలానే కొత్త హెమ్ మిషనరీ వచ్చేలా చూడాలని కోరినారుఉద్యోగస్తులు అందరికీ 75% ప్లేడే ఇవ్వాలని కోరినారు . స్థానిక పీవీఎన్ఆర్ సెంటెనరీ కాలనీ లో ఇంకా మెరుగుపరచవలసిన మౌలిక సదుపాయాల గురించి మరియు వివిధ సమస్యల గురించి చర్చించినారు .మైనింగ్ స్టాఫ్ సమస్యల గురించి చర్చించినారు డిఎల్ఆర్ కార్మికుల సమస్యలు తెలియజేసిన డిఎల్ఆర్ ఉద్యోగులు కమ్యూనిటీ హాల్ త్వరితగతిన పూర్తి చేయాలని కోరినారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతి కుమార్ జాయింట్ సెక్రటరీ ఎర్ర భాస్కర నాగ ప్రకాష్ , సెంట్రల్ కౌన్సిల్ మెంబర్ మల్లారు కొమరయ్య అసిస్టెంట్ పిట్ సెక్రటరీ కోటి , సురేష్ చంద్ర శేఖర్, దావూద్ రఫీ , కిష్టారం పిట్ సెక్రటరీ బాలాజీ సిహెచ్ పిట్ సెక్రటరీ నగేష్ మురళి కిషన్ రావు శ్రీనివాస్ రమేష్ విజయ్ గోపి మున్వర్ ఖాన్ లింగమూర్తి నాగేశ్వర రావు ఇతర ఐఎన్టీయూసీ ముఖ్య నాయకులు పాల్గొనడం జరిగింది.

# ప్రభుత్వ విప్ కార్యాలయం లో 37 మంది లబ్ధిదారులకు

## సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ



**నందిగామ, ఎల్లో సింగం రిపోర్టార్**
నందిగామ పట్టణం కాకాని నగర్‌లో సీఎం సహాయనిధి నుంచి మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య తమ కార్యాలయంలో కూటమినేతల సమక్షంలో మొత్తం 37 మంది లబ్ధిదారులకు రూ. 24 లక్షల 17 వేల 420 రూపాయల చెక్కులను స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సౌమ్య మాట్లాడుతూ %-% "ప్రజలు ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులను గుర్తించి సీఎం అందిస్తున్న సహాయనిధి అనేక కుటుంబాలకు బలమైన అండగా నిలుస్తోంది. సీఎం సహాయనిధి ద్వారా అందే ఈ ఆర్థిక సాయం ప్రజలకు జీవనాధారంగా మారుతోంది. ప్రజల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రజల పక్షానే ఉందని" పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ మండవ కృష్ణకుమారి కూటమినేతలు, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు. లబ్ధిదారులు ప్రభుత్వం మరియు ఎమ్మెల్యే సౌమ్య కి కృతజ్ఞతలు తెలుపుతూ, ఈ ఆర్థిక సాయం తమ కుటుంబాలకు ఎంతో దోహదం చేసిందని తెలిపారు.

## శ్రీ సంగమేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో మెడికల్ క్యాంప్



**రాజాం వంగర ఇల్లు సింగం**
కార్తీక మాసం రెండవ సోమవారంసంగాం శ్రీ సంగమేశ్వర స్వామి వారిని దర్శనానికి వచ్చే భక్తులను దృష్టిలో పెట్టుకుని వంగర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉచిత మెడికల్ క్యాంపు ని ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేశారు. ఈ క్యాంపును ఆలయఈఓ శ్యామలరావు ఆలయచైర్మన్ బోను ఆనందరావు ప్రారంభించారు. ఈ క్యాంపులో ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది వచ్చే భక్తులకు అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేస్తున్నారు.

## భారత మహిళా క్రికెట్ జట్టుకు ప్రభుత్వ విప్

### ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య శుభాకాంక్షలు..




**నందిగామ ఎల్లో సింగం రిపోర్టార్**
ప్రపంచ విజేతగా వరల్డ్ కప్‌ను గెలుచుకున్న భారత మహిళా క్రికెట్ జట్టుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ %-% "భారత మహిళా జట్టు అద్భుత ప్రతిభ, కృషి, పట్టుదలతో ప్రపంచ వేదికపై భారత క్రీడా గౌరవాన్ని మరింత ఎత్తుకు తీసుకెళ్లింది. ప్రతి భారతీయుడికి ఇది గర్వకారణం. మహిళా క్రీడాకారిణులు చూపించిన పోరాటపటిమ దేశంలోని యువతకు స్ఫూర్తిదాయకం. క్రీడా రంగంలో మహిళల ప్రతిభ ప్రపంచానికి చాటి చెప్పిన ఈ విజయం చరిత్రలో సువర్ణాక్షరాలతో నిలిచిపోతుంది" అని పేర్కొన్నారు. అలాగే, భవిష్యత్తులో మరెన్నో అంతర్జాతీయ విజయాలను సాధించి భారతదేశం పేరు ప్రతిష్ఠలను మరింతగా పెంచాలని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. తంగిరాల సౌమ్య భారత మహిళా జట్టు క్రీడాకారిణులకు, కోచ్ బృందానికి, భారత క్రికెట్ బోర్డుకు అభినందనలు తెలియజేస్తూ, ఈ విజయం భారత క్రీడా రంగానికి ఒక మైలురాయిగా నిలుస్తుందని అన్నారు.

## మహిళా భారత క్రికెట్ జట్టుకు రాజాం

### ఎమ్మెల్యే కొండ్రు మురళి మోహన్. శుభాకాంక్షలు తెలిపారు..



**రాజాం ఎల్లో సింగం**
ప్రపంచ విజేతగా వరల్డ్ కప్‌ను సాధించిన భారత మహిళా క్రికెట్ జట్టుకు రాజాం ఎమ్మెల్యే కొండ్రు మురళిమోహన్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయనమాట్లాడుతూ భారత మహిళా జట్టు అద్భుత ప్రతిభ, కృషి, పట్టుదలతో ప్రపంచ వేదికపై భారత క్రీడా గౌరవాన్ని మరింత ముందుకు తీసుకు వెళ్లిందని భారతీయుడికి ఇది గర్వకారణం. అని దేశంలోని యువతకు స్ఫూర్తిదాయకం. క్రీడా రంగంలో మహిళల ప్రతిభ ప్రపంచానికి చాటి చెప్పిన ఈ విజయం చరిత్రలో సువర్ణాక్షరాలతో నిలిచిపోతుందిఅని ఆయన అన్నారు. మరెన్నో అంతర్జాతీయ విజయాలను సాధించి భారతదేశం పేరు ప్రతిష్ఠలను మరింతగా పెంచాలని ఆయన అన్నారు.

# అధికారులు

# పాఠశాలల్లో, వసతి గృహాల్లో రాత్రి బస చేయాలి

- ●సమస్యలుంటే నేరుగా వాట్సాప్ చేయండి
- ●బహిరంగ మలవిసర్జన ప్రత్యేక దృష్టి సారించాలి
- ●పారిశుధ్యంతో వ్యాధులు నివారించవచ్చు
- ●జిల్లా కలెక్టర్ డా.ఎన్.ప్రభాకర రెడ్డి





బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:- జిల్లాలోని మండల ప్రత్యేక అధికారులు, మండల అభివృద్ధి అధికారులు, మండల డిప్యూటీ అధికారులు సిబ్బంది సకాలంలో వస్తున్నదీ, లేనిదీ పరిశీలించాలని, అలాగే తరచూ పర్యటనలు చేయాలని జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి పేర్కొన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా, మండల స్థాయి అధికా రులతో కలెక్టర్ వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధి కారులు తరచూ ఆయా ప్రాంతాల్లో పర్యటనలు చేయాలని, ఒక రాత్రి బస చేసేలా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. ముఖ్యంగా పాఠశాలల్లో, వసతి గృహాల్లో రాత్రి బస చేయాలని తేల్చిచెప్పారు. ఏ పని మీద క్యాంపు వెళ్లినా కూడా అక్కడ ఉండే పాఠశాలలు, వసతి గృహాలు, అంగన్వాడీ, ఆరోగ్య కేంద్రాలను పర్యటించాల్సిందేనని స్పష్టం చేశారు. కార్యాలయంలో సిబ్బంది సమయపాలన పాటించేలా చూడాలని, ఇందుకోసం నెలలో రెండు, మూడు రోజులైనా ఎంపీడీఓలు, మండల ప్రత్యేక అధికారులు తప్పనిసరిగా తనిఖీలు నిర్వహించాలని, కొన్నిసార్లు వేకువ జాములో కూడా తనిఖీలు ఉండాలని అన్నారు. అలాగే ఏదో ఒక హాస్టల్ లేదా రెసిడెన్షియల్ స్కూల్‌లో అల్పాహారం, మధ్యాహ్న భోజనం తప్పనిసరిగా చేయాలని చెప్పారు. గత కలెక్టర్ ఆదేశించిన మంచి పనులను కొనసాగిస్తూ, ప్రతి నెలా రాత్రి వేళ బస ఉండేలా ప్రణాళికలు చేసుకోవాలని, అందులో కనుగొన్న విషయాలను అడిగి తెలుసుకొని సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ రోజు అడ్డాపుశిల దేవాలయాన్ని సందర్శించడం జరిగిందని, అక్కడ జిల్లా యంత్రాంగం కనబడలేదని గుర్తుచేశారు. అధికారులకు సమస్యలు ఉంటే నేరుగా వాట్సప్ చేయాలని , ఉన్నదానిని అమలు చేయడంతో పాటు లోపాలను సరిదిద్దడం, అంతకుమించి సమస్యలు ఉంటే వాటిని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లడం వంటివి చేపట్టాలని సూచించారు. అలాగే సిబ్బందితో తరచూ సమావేశాలు, సమీక్షలు నిర్వహించాలని, ఉదయం నుంచి సాయంత్రం వరకు క్షేత్రస్థాయిలో పర్యటించాలని పేర్కొన్నారు. మండల పరిధిలోని రిజర్వాయర్లు, వాగులను ఎప్పటికప్పుడు పరిశీలించాలని, విపత్కర పరిస్థితుల్లో అత్యవసర సమయాల్లో విధులకు హాజరు కాని సిబ్బందిపై ఎటువంటి చర్యలు చేపట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మీ లోపాలను సరిదిద్దుకోవాలని, ఈ - ఆఫీస్ ద్వారానే ఉత్తర ప్రత్యుత్తరాలు జరగాలని ఉద్బోధించారు. పారిశుద్యంపై డిప్యూటీ ఎంపిడిఓలు గ్రామాల్లో పర్యటించి ప్లాస్టిక్ నివారణపై చర్యలు చేపట్టాలన్నారు. ప్రతీ దుఖాణానికి ఒక చెత్త బుట్ట ఇవ్వాలని, సంతల్లో వేలం పాడిన వారు చెత్త బుట్టలను అందజేయాలన్నారు. ఎక్కడైనా చెత్తవుంటే ఆ బాధ్యత సంబంధిత దుకాణదారుడే బాధ్యత తీసుకోవాలని తెలిపారు. దుకాణానికి 500 మీటర్లలో చెత్త కనబడితే దుకాణ యజమానికి జరిమానా విధించాలని అన్నారు. ముందుగా చెత్త ఎక్కువగా ఉన్న గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించి చెత్త లేకుండా బాధ్యతను తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఎక్కడ చెత్త ఉంటే అక్కడే పారిశుద్ధ్య సిబ్బంది విధులు నిర్వహించాలని, పారిశుధ్యంతో వ్యాధులను నివారించవచ్చని కలెక్టర్ స్పష్టం చేశారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడంతో పాటు ప్రజలు వ్యాధుల బారినుండి పడకుండా తగిన చర్యలు చేపట్టాలని అన్నారు. బహిరంగ మలవిసర్జనపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని, బహిరంగ మలవిసర్జన చేసిన ప్రదేశాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి, కెమెరాలు ఉన్నట్లు ప్రజలకు తెలియజేయాలని చెప్పారు. తద్వారా బహిరంగ మల విసర్జన ఉండబోదని అన్నారు. పిల్లలు బడికి దూరంగా ఉంటున్న విద్యార్థులపై దృష్టి సారించి బడిలో చేర్పించాలని, బాల్య వివాహాల పట్ల తల్లితండ్రులకు అవగాహన కల్పించి గతంలో మాదిరిగా డిక్లరేషనును పొందాలని కలెక్టర్ అధికారులకు తెలిపారు. మండల పరిధిలో ఉండే గ్రామాల్లో తలెత్తే సమస్యలను గుర్తించి తమకు తెలియజేయాలని మండల అధికారులను కలెక్టర్ కోరారు. పిజిఆర్ఎస్ ద్వారా అందిన అర్జీలపై సత్వర పరిష్కారం చూపాలని అన్నారు. సచివాలయ ఉద్యోగులు సకాలంలో విధులకు హాజరు కావడం లేదనే విమర్శలు వస్తున్నాయని, వాటిపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని, సచివాలయ సిబ్బందికి ఐడి కార్డులను మంజూరుచేయాలన్నారు. గ్రామంలో అన్ని శాఖలు చేపడుతున్న పనులపై పరిశీలించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఎంపిడిఓల పాత్రను అధికారులు తెలుసుకొని సమీక్షించుకోవాలని, గ్రామంలో అన్ని శాఖలు చేపడుతున్న పనులపై పరిశీలించడం జరుగుతుందని కలెక్టర్ ఉద్బోధించారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా అధికారులు, మండల అధికారులు, మండల ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి



పార్వతీపురం ఎల్లో సింగం ప్రతినిధి: పార్వతీపురం మన్యం జిల్లా, కురుపాం మండల కేంద్రానికి చెందిన టిడిపి సీనియర్ కార్యకర్త బలగ రామకృష్ణ, కృష్ణవేణి దంపతులు కొద్దిరోజుల క్రితం ద్విచక్ర వాహన ప్రమాదంలో గాయపడ్డారని విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్ %ఈ% కురుపాం ఎంఎల్ఏ తోయక జగదీశ్వరి. సోమవారం నాడు రామకృష్ణ గారి స్వగృహానికి వెళ్లి వారి ఇరువురికి పరామర్శించి ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుత పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. తొందరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్యే గారి వెంట ఏఎంసి చైర్పర్సన్ కడ్రక కళావతి, రాష్ట్ర ఎస్టీ కమీషన్ సభ్యులు కడ్రక మల్లేశ్వరరావు, రాష్ట్ర ట్రైకార్ బోర్డ్ డైరెక్టర్ పువ్వల లావణ్య, మండల పార్టీ అధ్యక్షులు కొండయ్య, ఏఎంసి వైస్ చైర్మన్ గౌరీ శంకర్, నియోజకవర్గ మహిళా కార్యదర్శి వెంపటాపు భారతి, మాజీ ఏఎంసీ చైర్మన్ కోలా రంజిత్ కుమార్, పిఏసిఎస్ చైర్మన్ కిషోర్, జి.ఎల్.పురం మండల కన్వీనర్ అడ్డాకుల నరేష్, సుకేష్ చంద్ర, సాయి, కూటమి నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## ఖైదీల సంక్షేమం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలి

### సీనియర్ సివిల్ జడ్జి మరియు సెక్రటరీఎ. కృష్ణ ప్రసాద్



బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:- ఖైదీల సంక్షేమం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని విజయనగరం సీనియర్ సివిల్ జడ్జి మరియు సెక్రటరీ ఎ.కృష్ణ ప్రసాద్ అన్నారు. సోమవారం జిల్లా పర్యటనకు విచ్చేసిన ఆయన పట్టణంలోని సబ్ జైలును ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.జైలులో ఉన్న ఖైదీల స్థితిగతులు, ఆహార వసతులు, ఆరోగ్య సదుపాయాలు, భద్రతా ఏర్పాట్లు, రికార్డుల నిర్వహణ తదితర అంశాలను పరిశీలించా రు.జైలు సిబ్బంది విధుల పట్ల క్రమశిక్షణ, నిబద్ధతతో పని చేయాలని సూచించారు. తనిఖీ సందర్భంగా జైలు సూపరింటెండెంట్ మరియు ఇతర సిబ్బందితో ప్రధాన న్యాయ మూర్తి మాట్లాడి, ఖైదీల సంక్షేమం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని జైలు సిబ్బందిని ఆదేశించారు. జైలులో పరిశుభ్రత, వైద్య సదుపాయాలు, భద్రతా వ్యవస్థలపై తగిన సూచనలు ఇచ్చారు.ఖైదీలతో వ్యక్తిగతంగా మాట్లాడిన జడ్జి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అవసరమైన సదుపాయాలను మెరుగుపరచడంపై చర్చించారు. ఈ తనిఖీలో జిల్లా న్యాయ సేవా సంస్థ ప్రతినిధులు, లోక్ అదాలత్ సభ్యులు టి. జోగారావు, జైలు అధికారులు, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## ఎన్ పి సిఎల్ కంపెనీ సేవలు ప్రశంసనీయం

### ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర





పార్వతీపురం ఎల్లో సింగం ప్రతినిధి: ఎన్ పీ సి ఎల్ కంపెనీ పార్వతీపురం నియోజకవర్గానికి అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర పేర్కొన్నారు. ఎన్ సీపి ఎల్ కంపెనీ, కార్పోరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద పార్వతీపురం నియోజకవర్గానికి గతంలో నాలుగు అంబులెన్సులు మంజూరు చేసిందని గుర్తు చేసారు. తాజాగా పార్వతీపురం నియోజకవర్గానికి నాలుగు, పాలకొండ నియోజకవర్గానికి రెండు అంగన్వాడీ కేంద్రాలను మంజూరు చేసిందని చెప్పారు. వెంకంపేట, ఎం. ఆర్. నగరం పెదమరికి, పుట్టూరు నూతన భవనాలకు శంఖుస్థాపనలు కూడా చేసుకున్నామని ఎమ్మెల్యే వెల్లడించారు. ఆ సంస్థ మేనేజరు ఆంధ్రాకు చెందిన వారు కావడంతో పార్వతీపురం నియోజకవర్గానికి భారీగా నిధులు మంజూరు చేస్తున్నారని అందుకు ఆ సంస్థకు కృతజ్ఞతలు తెలియచేస్తున్నట్లు పేర్కొన్నారు. వచ్చే ఏడాది కూడా అవకాశం ఉంటే కార్పోరేట్ సామాజిక బాధ్యతగా పార్వతీపురానికి సాయం అందించాలని ఎన్ సీ పిఎల్ యాజమాన్యానికి ఆయన విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో టిడిపినాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# వ్యవసాయం మార్కెట్ పై నిత్యం నిఘా ఉండాలి

◆బీసీ హాస్టల్స్ మౌళిక సదుపాయాలు కచ్చితంగా ఉండాలి

◆అధికారులకు ఎమ్మెల్యే దగ్గుపాటి ఆదేశం

◆వివిధ శాఖల అధికారులతో ఎమ్మెల్యే దగ్గుపాటి సమీక్ష

◆ఆసుపత్రులలో అభివృద్ధి పనులు వేగంగా జరగాలన్న ఎమ్మెల్యే





అనంతపురం ఎల్లో సింగం

వ్యవసాయ మార్కెట్ యార్డు పై ప్రత్యేకమైన నిఘా ఉండాలని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ఆదేశించారు. అనంతపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ముందుగా వ్యవసాయ మార్కెట్ యార్డు అధికారులతో జరిగిన సమావేశంలో పలు అంశాల గురించి ఎమ్మెల్యే ఆరా తీశారు. పశువుల సంత, చీనీ మార్కెట్ తో పాటు ఇతర వాటిలో రికార్డులు సరిగా ఉండాలన్నారు. రైతులకు ఎక్కడా ఇబ్బంది ఉండకూడదని.. అలాగే అదనంగా వసూళ్లు చేయడం వంటివి ఉండకూడదన్నారు. ఏ రోజైనా సరే తానే ప్రత్యక్షంగా వచ్చి రికార్డులు, అక్కడి పరిస్థితులు చూస్తానన్నారు. ఎక్కడా తేడా ఉన్నా.. సంబంధిత సిబ్బంది, అధికారులపై చర్యలు ఉంటాయన్నారు. రైతులకు మార్కెట్ యార్డులో మౌళిక వసతులు కల్పించాలన్నారు. బీసీ సంక్షేమశాఖ వసతిగృహాల వార్డెన్లతో జరిగిన సమీక్షలో.. హాస్టల్స్ లో ఎంత మంది పిల్లలున్నారు... వారికి అక్కడ అందుతున్న సౌకర్యాల గురించి ఆరా తీశారు. మెను ప్రకారం విద్యార్థులకు భోజనం అందాలన్నారు. అమ్మాయిల వసతి గృహాల వద్ద భద్రత ఉండాలని.. వార్డెన్ల నిఘా ఉండాలన్నారు. అనుమతి లేకుండా బయట వ్యక్తులు లోనికి రాకూడదన్నారు. వసతి గృహాల్లో ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలన్నారు. ఏపీఎంఎస్ఐడీసీ ఇంజనీర్ తో జరిగిన సమావేశంలో ఆసుపత్రుల్లో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతి గురించి తెలుసుకున్నారు. పాతూరు సీడీ ఆసుపత్రితో పాటు ప్రభుత్వాసుపత్రిలలో పెండింగ్ పనులు ఎంత వరకు వచ్చాయని ఆరా తీశారు. పనులు వేగంగా జరగాలని, నాణ్యతతో ఉండాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆదేశించారు...



కుప్పం నవంబర్ 3(ఎల్లోసింగం)

కుప్పం పర్యటనకు విచ్చేసిన స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ గౌరవనీయులు శ్రీ కొమ్మిరెడ్డి పట్టాభిరామ్ ని ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి సాధారంగా స్వాగతం పలికిన మండల పార్టీ అధ్యక్షుడు రాజగోపాల్ మరియు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు.

## తుఫాన్ వలన నష్టపోయిన రైతులకు పరిహారం ఇవ్వాలి

### ఏపీ రైతు సంఘం, కౌలు రైతు సంఘం డిమాండ్



పార్వతీపురం ఎల్లో సింగం ప్రతినిధి:

మొంథా తుఫాన్ వలన వరి, పత్తి, మొక్కజొన్న పంటలకు తీవ్ర నష్టం వాటిల్లిందని, రైతులు ఆగమ్య గోచన స్థితిలో ఉన్నారని వెంటనే ప్రభుత్వం నష్టపరిహారంతో ఆదుకోవాలని ఏపీ రైతు సంఘం, కౌలు రైతు సంఘం జిల్లా నాయకులు జిల్లా కలెక్టర్ను కోరారు. సోమవారం ఏపీ రైతు సంఘం పార్వతీపురం మన్యం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రభాకర్ రెడ్డికు వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఏపీ రైతు సంఘంజిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎం.కృష్ణమూర్తి, బంటు దాసు, ఏపీ కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి రెడ్డి రమణమూర్తి మాట్లాడుతూ మొలకెత్తిన మొక్కజొన్న, వరి మరియు రంగు మారిన పత్తిని ప్రభుత్వమే ఆర్.బి.కెల ద్వారా కొనుగోలు చేయాలనీ ప్రభుత్వాన్ని కోరారు. ధాన్యం కోతకు రావడంతో ప్రభుత్వం ఎటువంటి కొనుగోలు ప్రక్రియ చేపట్టకపోవడంతో తయారైన ధాన్యాన్ని ప్రైవేట్ వ్యాపారస్తులు 1700 నుండి 1900 వరకు కొనుగోలు చేపట్టి రైతులకు మోసం చేస్తున్నారని పేర్కొన్నారు. దీనిని ఏపీ రైతు సంఘం తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు. తక్షణమే ప్రభుత్వం కలుగజేసుకొని కనీసం మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేపట్టాలని, ప్రైవేట్ వ్యాపారస్తులను నియంత్రించాలని, కూరగాయలు, ఉద్యానవ పంటలకు నష్టపరిహారం ఇవ్వాలని, అలాగే అన్నదాత సుఖీభవ ద్వారా 20 వేల రూపాయలు వెంటనే కౌలు రైతులకు జమ చేయాలని, కొత్త కౌలు చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు గేదెల సత్యనారాయణ, రెడ్డి లక్ష్మనాయుడు, భవిరిపూడి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## పారదర్శకంగా రీసర్వే ఉండాలి

### దేవాలయాల వద్ద పటిష్ట భద్రత ఏర్పాట్లు చేయాలి

### జేసీ సి..యశ్వంత్ కుమార్ రెడ్డి




పార్వతీపురం ఎల్లో సింగం ప్రతినిధి:

జిల్లాలో చేపడుతున్న రీసర్వేపై జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి సోమవారం కలెక్టర్ కార్యాలయంలో సమీక్షించారు. మండలాల వారీగా వివరాలు అడిగి తెలుసుకున్న ఆయన రెవిన్యూ, సర్వే అధికారులకు పలు సూచనలు చేస్తూ దిశా నిర్దేశం చేశారు. వీలైనంత వరకు పక్కా రికార్డులతో భూయజమానుల సమక్షంలోనే రీసర్వే చేపట్టాలని అన్నారు. సర్వే అధికారులు క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి రీసర్వేను చేపట్టాలని, ఎక్కడా ఎటువంటి తప్పిదాలకు తావులేకుండా పారదర్శకంగా చేపట్టాలని ఆదేశించారు. అదే సమయంలో ప్యూరిఫికేషన్ ఆఫ్ ల్యాండ్ రికార్డ్స్ కూడా పక్కాగా ఉండాలని, పూర్తి చేసిన మేరకు రికార్డులన్నీ పారదర్శకంగా ఉండాలని జేసీ స్పష్టం చేశారు. అనంతరం దేవాలయాల నిర్వహణపై తహసీల్దార్లు, దేవాదాయ శాఖ సిబ్బందితో సమీక్షించారు. ప్రత్యేక పర్వ దినాల్లో భక్తుల రద్దీని ముందే అంచనా వేసి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. రెవిన్యూ, పోలీస్, దేవాదాయ, ఇతర శాఖలు సమన్వయం చేసుకొని ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ సమావేశంలో సబ్ కలెక్టర్ ఆర్. వైశాలి, మండల తహసీల్దార్లు, సర్వేయర్లు, ఉప తహసీల్దార్లు, దేవాదాయ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మాక్ అసెంబ్లీకి ఎంపికైన విద్యార్థిని సత్కరించిన

### ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య





నందిగామ, ఎల్లో సింగం రిపోర్టార్

నందిగామ పట్టణంలోని కాకాని నగర్‌లో ఉన్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కార్యాలయంలో సోమవారం నాడు ఓ గౌరవప్రదమైన కార్యక్రమం జరిగింది. చందర్లపాడు మండలం కోనాయపాలెం గ్రామానికి చెందిన పదవ తరగతి విద్యార్థి వల్లెపు అరవింద్ నవంబర్ 26న భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించనున్న మాక్ అసెంబ్లీలో పాల్గొనుటకు ఎంపిక కావడం గర్వకారణమని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పేర్కొన్నారు. ఈ సందర్భంగా కూటమినేతలతో కలిసి అరవింద్‌ను శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలియజేశారు. “ఇది మీ ప్రతిభకు గుర్తింపు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని మనస్ఫూర్తిగా ఆశిస్తున్నాను” అని ఆమె అభినందనలు తెలిపారు. అరవింద్‌కి ఈ అవకాశాన్ని అందించిన ఉపాధ్యాయులు, కుటుంబ సభ్యులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం విద్యార్థులలో ప్రజాస్వామ్యంపై అవగాహన పెంపొందించేందుకు ప్రేరణగా నిలుస్తుందని స్థానికులు అభిప్రాయపడ్డారు.

YELLOW SINGAM (VEERAMACHINENI BROADCASTING PRIVATE LIMITED) CHIEF EDITOR: VEERAMACHINENI SURYA CHOWDARY ADDRESS :40-9-99, Ramakrupa complex, Sai Nagar, Benz Circle, Vijayawada, Andhrapradesh, Pin: 520010 CELL: 9949093032 Email: yellowsingamcbn@gmail.com Website: www.yellowsingam.in